# వాస్తవం

మంగళవారం 24.03.2026

డెయిలీ.కామ్

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)



జర్నలిస్ట్స్ సంక్షేమ సంఘం

Red 914/2015

జర్నలిస్ట్స్ సంక్షేమమే పరమావధిగా

జర్నలిస్ట్స్ హక్కుల కోసం....

వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110


# ఏది నిజం? ఎవరు సీఎం?



## మళ్ళీ గెలిచేది మేమే నేనే మళ్ళీ సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎవరు అడ్డొచ్చినా తొక్కుకుంటూపోతా అంటూ సీఎం రేవంత్ రెడ్డి అటు ప్రతిపక్ష బీఆర్ఎస్‌కి సవాళ్లు విసురుతున్న విషయం తెల్సిందే.ఈ సవాళ్లు పైకి ప్రతిపక్ష పార్టీకి ఇచ్చినట్లుగా ఉన్నా అసలు ఉద్దేశ్యం వేరే అని అంటున్నారు.స్వంత పార్టీ సీనియర్ నేతలు, మంత్రులకే రేవంత్ వార్నింగ్ ఇస్తున్నారనే గుసగుసలు విన్పిస్తున్నాయి.ఇప్పుడే కాదు..భవిష్యత్‌లో కూడా తన సీఎం కుర్చీకి పోటీ రావద్దనే సంకేతాలు,వార్నింగ్‌లు ముఖ్యమంత్రి రేవంత్ ఇస్తున్నారనే ప్రచారం ఉంది.

## భవిష్యత్‌లో బీసీ సీఎం టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గనుక మళ్ళీ గెలుపొందే పక్షంలో సీఎం అభ్యర్థిగా ఏ వర్గాల నుంచి ఉంటారనే చర్చ ఇప్పుడు జోరుగా నడుస్తోంది.ఓ వైపు రాష్ట్రంలో బీసీ నినాదం ఊపందుకున్న విషయం తెల్సిందే.బీసీలకు రాజ్యాధికారం కావాలంటూ అన్ని రాజకీయ పార్టీలు గొంతెత్తున్న సందర్భంలో అధికార కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఎన్నికల్లో గెలుపొందేది కాంగ్రెస్ పార్టీనేనని, బీసీ ముఖ్యమంత్రి అవుతాడని ఆ పార్టీ నేతలు అంటున్నారు.తాజాగా భవిష్యత్తులో కాంగ్రెస్ నుంచి తెలంగాణకు బీసీ నేత సీఎం అవుతాడని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, బీజేపీల నుంచి ఒక బీసీ నేత సీఎం అవుతాడని ఆ పార్టీల అధ్యక్షులు కేసీఆర్, ఎన్.రాంచందర్‌రావులకు చెప్పే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు.ఇదిలా ఉంటే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల తరచూగా మళ్లీ గెలిచేది మేమే..నేనే సీఎం అంటూ బహరంగ సభల వేదికగా ప్రకటిస్తూ వస్తున్నారు.ఏకంగా మంత్రివర్గాన్నే రేవంత్ ప్రకటిస్తున్నారు.

## గిగ్ కార్మికుల సంక్షేమం, న్యాయవాదుల రక్షణ

# బిల్లులకు ఆమోదం



అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక బిల్లులకు ప్రభ్వుత్వం అమోదం తెలిపింది. విద్వేష పూరిత ప్రసంగాల నిరోధక బిల్లు, గిగ్ కార్మికుల సంక్షేమం బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలానే.. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించేందుకు ప్రభుత్వం ఒకే చెప్పింది.తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు, కుల గణనపై స్వతంత్ర నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికను కేబినెట్ ఆమోదించింది. విద్యాలయాల్లో కుల వివక్షను నియంత్రించేందుకు రోహిత్ వేముల చట్టం విధివిధానాల రూపకల్పన కోసం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

విద్యాలయాల్లో కుల వివక్షను నియంత్రించేందుకు ఉద్దేశించిన రోహిత్ వేముల చట్టం విధివిధానాల రూపకల్పనకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం. మంత్రివర్గం ఉప సంఘం సభ్యులుగా దామోదర రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఎంపికయ్యారు.



వివరాలు..12లో..

# వార్‌కు తాత్కాలిక బ్రేక్

## 5 రోజుల పాటు దాడులు నిలిపివేస్తున్నాం..

## ట్రంప్ కీలక ప్రకటన



**వాషింగ్టన్:** మధ్యప్రాచ్యంలో ఘర్షణలు తీవ్రమవుతున్న వేళ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక ప్రకటన చేశారు. ఇరాన్ విద్యుత్ ప్లాంట్లు, మౌలిక వసతులపై 5 రోజుల పాటు దాడులు నిలిపివేయాలని తాను ఆదేశాలు జారీచేసినట్టు తన ట్రూత్ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. రెండ్రోజులుగా వాషింగ్టన్, టెహ్రాన్ మధ్య చర్చలు జరుగుతున్నాయని, చర్చలు సజావుగా, నిర్మాణాత్మకంగా ఉన్నాయని చెప్పారు. ఇరాన్ - అమెరికా, ఇజ్రాయెల్ మధ్య యుద్ధం నాలుగో వారంలోకి చేరుకోగా, తొలిసారి ట్రంప్ ప్రకటనతో ఉద్రిక్తతలు తగ్గేందుకు అవకాశాలున్నాయనే సంకేతాలు వెలు వడుతున్నాయి.దీనికి ముందు, చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధిని 48 గంటల్లోగా తెరవాలని ఇరాన్‌కు ట్రంప్ అల్టిమేటం ఇచ్చారు. లేదంటే ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు చేస్తామని హెచ్చరించారు. ఆ గడువు ముగుస్తుండటంతో ట్రంప్ తాజాగా ఐదు రోజుల పాటు దాడులకు బ్రేక్ వేస్తున్నట్టు ప్రకటించారు. ఇరాన్‌తో చర్చలు కొనసాగుతాయని, వాటి ఫలితంపై ఆధారపడి భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని తెలిపారు. కాగా, ఏవైనా షరతులకు అంగీకరించడం కానీ లాంఛనంగా చర్చలు ప్రారంభం కావడంపై కానీ ఇంకా టెహ్రాన్ స్పందించలేదు.

పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళన కరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం మధ్యా హ్నం రెండు గంటలకు ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధాని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు.

# పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళనకరం

- మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోంది
- భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోంది
- ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చింది
- ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోంది
- పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టాం
- పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నాం
- ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకం
- దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్స్ ఉన్నాయి
- ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధం
- లోక్‌సభలో ప్రధాని నరేంద్ర మోదీ వెల్లడి



**న్యూఢిల్లీ, మార్చి 23:** పశ్చిమాసియాలో పరిస్థితి ఆందోళన కరంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ చెప్పారు. సోమవారం మధ్యా హ్నం రెండు గంటలకు ఆయన లోక్‌సభలో మధ్యప్రాచ్యంలో యుద్ధం గురించి ప్రసంగించారు. మూడు వారాలుగా యుద్ధం కొనసాగుతోందన్న ప్రధా ని మోదీ.. భారత్ ఇంధన అవసరాలను పశ్చిమాసియా తీరుస్తోందన్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ యుద్ధం భారత్‌కు ఎన్నో సవాళ్లు తీసుకొచ్చిందని మోదీ అన్నారు. ప్రజలపై యుద్ధం తీవ్ర ప్రభావం చూపిస్తోందని కూడా ప్రధాని మోదీ వెల్లడించారు. పశ్చిమాసియాలో కోటి మందికిపైగా భారతీయులు ఉన్నారని, గల్ఫ్‌లో ఉన్న భారతీయుల రక్షణకు చర్య లు చేపట్టామని ప్రధాని మోదీ లోక్ సభలో చెప్పారు. 24 గంటలూ కంట్రోల్ రూమ్స్, హెల్ప్‌లైన్స్ ఏర్పాటు చేశామని, 3.75 లక్షల మంది భారతీయులు క్షేమంగా వెనక్కి వచ్చారని మోదీ తెలిపారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ కొరత లేకుండా చర్యలు చేపట్టామన్నారు. పశ్చిమాసియా పరిస్థితిని నిశితంగా పరిశీలిస్తున్నామని చెప్పారు.ఆయిల్, గ్యాస్, ఎరువుల సరఫరాకు హోర్ముజ్ జలసంధి కీలకమని మోదీ చెప్పారు. ఇంధన భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, దేశంలో 60 శాతం ఎల్పీజీ ఉత్పత్తి చేస్తున్నామని, 41 దేశాల నుంచి ఇంధనం కొనుగోలు చేస్తున్నామని మోదీ స్పష్టం చేశారు. దేశంలో 53 లక్షల మెట్రిక్ టన్నుల పెట్రోల్ రిజర్వ్స్ ఉన్నాయని, హోర్ముజ్ నుంచి మరిన్ని నౌకలు భారత్‌కు వస్తున్నాయని మోదీ వెల్లడించారు.రైల్వేల విద్యుదీకరణతో 180 కోట్ల లీటర్ల డీజిల్ ఆదా అయిందని కూడా మోదీ లోక్ సభలో చెప్పారు. ప్రపంచానికి ఆర్థికమాంద్యం ముప్పు పొంచి ఉందన్న ప్రధాని, భారత్‌పై మాంద్యం ప్రభావం పడకుండా చూస్తున్నామని, ఎలాంటి సంక్షోభాన్నైనా ఎదుర్కొనేందుకు సిద్ధమని మోదీ అన్నారు. ఖరీఫ్‌లో రైతులకు డీజిల్ కొరత లేకుండా చూస్తున్నామని, పవర్ ప్లాంట్స్‌కు కావాల్సినంత బొగ్గు నిల్వలు ఉన్నాయని మోదీ పేర్కొన్నారు. గల్ఫ్ సంక్షోభంపై పార్లమెంట్ మొత్తం ఒకే గళం వినిపించాలని మోదీ ఈ సందర్భంగా కోరారు.

## కోర్టు ధిక్కరణ కేసులో దోషిగా హైడ్రా కమిషనర్..!



హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు హై కోర్టులో చుక్కెదురైంది. కోర్టు ధిక్కరణ కేసులో తెలంగాణ హైకోర్టు ఆయనను దోషిగా తేల్చింది. బతుకమ్మ కుంట భూమి వ్యవహారంలో ఉద్దేశపూర్వకంగానే రంగనాథ్ కోర్టు ఆదేశాలు ఉల్లంఘించారని సోమవారం హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. స్టేటస్ కో ఆదేశాలు ఉన్నప్పటికీ వివాదంలో ఉన్న భూమిని, ప్రభుత్వ భూమిగా పేర్కొంటూ బతుకమ్మ కుంట నిర్మించడంపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది హైకోర్టు.వివాదంలో ఉన్న బతుకుమ్మ కుంట భూమి వ్యవహారంపై దాఖలైన పిటిషన్లపై విచారించిన హైకోర్టు సోమవారం హైడ్రా కమిషనర్‌ను దోషిగా తేల్చింది. నాలుగు వారాల్లో సదరు భూమిలో చేపట్టిన అన్ని నిర్మాణాలను తొలగించాలని, పూర్తి నివేదికను అందజేయాలని హైడ్రా కమిషనర్ రంగనాథ్‌కు అత్యున్నత ధర్మాసనం ఆదేశాలు జారీ చేసింది. చట్టాన్ని, కోర్టు ఆదేశాలను ఉల్లంఘించిన ప్రభుత్వ అధికారులపై కఠిన చర్యలు తప్పవని హైకోర్టు హెచ్చరించింది.

## ఎన్ని వాహనాలు కొన్నా 2 శాతం అదనపు ట్యాక్స్ ఉండదు



వివరాలు..12లో..

ఇకపై రెండు, అంతకంటే ఎక్కువ వాహనాలు ఒకే వ్యక్తి కొనుగోలు చేసినా 2 శాతం అదనపు పన్ను ఉండదని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎన్ని వాహనాలు కొనుగోలు చేసినా అదనపు పన్ను ఉండదని స్పష్టం చేశారు.

## హరీశ్ వర్సెస్ ఉత్తమ్

బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో మాటల యుద్ధం



13లో..

# అసెంబ్లీ ముట్టడికి బయల్దేరిన బీజేపీ నాయకుల అరెస్ట్

వాస్తవం : తిరుమలగిరి



బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్ర రావు పిలుపు మేరకు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి వెళ్లకుండా బీజేపీ నాయకులను అక్రమంగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారని జిల్లా ఉపాధ్యక్షులు మేడబోయిన యాదగిరి అన్నారు. అక్రమ అరెస్టులు చేసి బిజెపి పోరాటాలను అణిచివేయలేరన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేంత వరకు రాష్ట్ర ప్రజల తరఫున భారతీయ జనతా పార్టీ పోరాటం చేస్తుందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే నిరసనలు ఆందోళనలు చేసే హక్కు ప్రతిపక్ష పార్టీలకు లేదా అని ప్రశ్నించారు. ప్రతిపక్షాలను ప్రశ్నించకుండా అడ్డుకుంటూ కాంగ్రెస్ ప్రభుత్వం బిజెపి నాయకులను ఎక్కడికక్కడ అరెస్టులు చేస్తుందన్నారు. అరెస్ట్ అయినవారిలో బీజేపీ పార్టీ సూర్యాపేట జిల్లా ఉపాధ్యక్షులు మేడబోయిన యాదగిరి, మండల అధ్యక్షులు వెల్పుల బంగారు, యువమోర్చ నాయకులు వేల్పుల శ్రీనివాస్, విద్యార్థి నాయకుడు హరీష్, గిరిజన మోర్చా నాయకులు సంతోష్ నాయక్, బొల్లంపల్లి వార్డు సభ్యులు చవ్వా సురేష్, తేరటి రాకేష్, అగ్రగట్టు రాజులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్లో నిర్బంధించారు.

## దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో



# భగత్ సింగ్ వర్ధంతి

వాస్తవం : తిరుమలగిరి

తిరుమలగిరి మండల కేంద్రంలో తెలంగాణ చౌరస్తా నందు భగత్ సింగ్ తొంభై అయిదవ వర్ధంతి ని దళిత బహుజన సామాజిక సంఘాల ఆధ్వర్యంలో సామాజిక తెలంగాణ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు కొత్తగట్టు మల్లయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధుడు యువ నాయకుడు జీనా హైతో మర్ నా సిఖో అంటూ స్వాతంత్రం మా జన్మ హక్కు అని నినదించి సంతోషంగా నా దేశం కోసం నా ప్రాణం అంటూ ఉరి శిక్షను భరించిన గొప్ప యోధుడు భగత్ సింగ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు మాజీ సర్పంచ్ నాగుల వెంకన్న, పులిమామిడి సోమన్న, చేను శ్రీనివాస్, పోరెల్ల లక్ష్మయ్య, నల్లురి రమేష్, పరుచూరి కొండస్వామి, జంపాల మల్లయ్య, కళ్ళాట్లపల్లి రాములు, సామల రమేష్, పత్తెపురం యాదగిరి, కందుకూరి కృష్ణ, బాకీ శ్రీనివాస్, నీర్మాల బాలకృష్ణ, వారణాసి మురళి, కళాశ్రీ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి ఆధ్వర్యంలో

# ఏప్రిల్ 14న భారీ ర్యాలీ

జిల్లా అధ్యక్షుడు. సుందిల్ల సతీష్

వాస్తవం : జైపూర్ :



ఏప్రిల్ 14 తేదీన మూడు ప్రధాన డిమాండ్లతో ఉద్యమకారులకు 250 గజాల స్థలం మరియు ఎస్సీలకు 20 % శాతం రిజర్వేషన్. బీసీలకు 42% రిజర్వేషన్. ముస్లింలకు మరియు గిరిజనులకు 12 శాతం రిజర్వేషన్. ఇవ్వాలని ఈ యొక్క కార్యక్రమంలో భాగంగా డాక్టర్ పిడమర్తి రవి ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మరియు ఉద్యమకారుల సంఘం చైర్మన్ ఎస్సీ రిజర్వేషన్ పోరాట సమితి అధ్యక్షుడు .వచ్చే నెల నిర్వహిస్తున్నా బ్లూ బ్లాక్ గ్రీన్ షర్ట్ కవాతు ర్యాలీ సభను నిర్వహిస్తున్నట్లు మరియు డాక్టర్ పిడమర్తి రవి ఏప్రిల్ 14 సాయంత్రం నాలుగు గంటలకు బషీర్బాగ్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం నుండి ట్యాంక్ బండ్ సెక్రటేరియ 125 అడుగుల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు వేలాది మందితో భారీ ర్యాలీ ఉంటుంది అన్నారు కావున మంచిర్యాల జిల్లా నుండి కూడా అధిక సంఖ్యలో పాల్గొని ఈ యొక్క భారీ కవాతు ర్యాలీని ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీలు ఈ యొక్క సభ మరియు ర్యాలీని విజయవంతం చేయాలని మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు సుందిల్ల సతీష్.. పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సంతోష్ సాయి కుమార్ మహేష్లు తదితరులు పాల్గొన్నారు.

## గోశాలలో గోవుల సంరక్షణపై

# ఆలయ ఈవో సమీక్ష



వాస్తవం : వేములవాడ ఆర్ సి

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం పరిధిలో ఉన్న తిప్పాపూర్ గోశాలను ఆలయ ఈవో ఎల్. రమాదేవి పరిశీలించారు. వేసవికాలాన్ని దృష్టిలో ఉంచుకుని గోశాలలో గోవులకు కల్పిస్తున్న సౌకర్యాలను సమీక్షించారు. గోవులకు ఎండ వేడి తాకకుండా ఉండేందుకు షెడ్ల చుట్టూ గ్రీన్ నెట్ ఏర్పాటు చేయడం, కూలర్లు, ఫ్యాన్లు ఏర్పాటు చేయడం, చలువ పందిళ్లు ఏర్పాటు చేయడం వంటి చర్యలను పరిశీలించారు. అలాగే గోవులకు తాగునీరు, కార్న్ సైలేజ్, (పశువులకు ఇచ్చే ప్రత్యేక ఆహారం) సరైన విధంగా అందుతున్నాయా అనే విషయాన్ని కూడా పరిశీలించారు. గోవులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించి, వాటికి పెట్టి గోవులు తింటున్నాయా లేదా అని కూడా ఈవో రమాదేవి చూశారు. గోవుల ఆరోగ్య పరిస్థితిపై సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. గోవులకు ఎలాంటి లోటు రాకుండా పూర్తి స్థాయిలో సంరక్షణ కల్పించాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

# వార్డు సభ్యులకు శిక్షణ

## ఆర్డీవో జయచంద్ర రెడ్డి



వాస్తవం:మనోహరాబాద్:

మనోహరాబాద్ మండలంలోని ముప్పిరెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో సోమవారం నూతనంగా ఎన్నికై న వార్డు సభ్యులకు అధికారులు శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తూప్రాన్ ఆర్డీవో జయచందర్ రెడ్డి హాజరై వార్డు సభ్యులకు శిక్షణ ఇచ్చారు. గ్రామ అభివృద్ధి ఏ విధంగా చేయాలి, అన్న విషయాలపై వార్డు సభ్యులకు అవగాహన కల్పించారు.అనంతరం గ్రామ పాలన గురించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కృష్ణమూర్తి,ఎంపీఓ శ్రీనివాస్ రెడ్డి, ముప్పిరెడ్డిపల్లి సర్పంచ్ రాజనర్సింహ,వార్డు సభ్యులు పాల్గొన్నారు..



# పదిర బ్రిడ్జి మరమ్మతు పనులు ప్రారంభం

వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో పదిర బ్రిడ్జి గత వర్షకాలంలో దెబ్బతిని దాదాపు ఏడు నెలలు గడిచినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. పలు పత్రికల్లో వార్తలు వచ్చినప్పటికీ అధికారులు స్పందించకపోవడం గమనార్హం.అయితే తాజాగా ఆర్అండ్బీ అధికారులు స్పందించి బ్రిడ్జి మరమ్మతు పనులను ప్రారంభించారు. ప్రస్తుతం పనులు కొనసాగుతున్న నేపథ్యంలో వాహనాలను రూట్ డైవర్ట్ చేసి పంపిస్తున్నారు. దీంతో స్థానిక వాహనదారులు హర్షం వ్యక్తం చేస్తూ, పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతున్నారు.ఇదిలా ఉండగా మాచారెడ్డి నుండి సిరిసిల్ల వరకు రహదారి పూర్తిగా గుంతలమయంగా మారి వాహనదారులకు ప్రమాదకరంగా మారింది. ఈ రహదారిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో గుంతలను వెంటనే పూడ్చాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.అదేవిధంగా ఎల్లారెడ్డిపేట పాత బస్టాండ్ నుంచి కొత్త బస్టాండ్ వరకు రోడ్డుపై అనధికారికంగా దుకాణాలు ఏర్పాటు చేయడం వల్ల ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. కొంతమంది వ్యాపారులు బోర్డులు, కటౌట్లు నడిరోడ్డులో పెట్టడం వల్ల వాహనదారులకు ప్రమాదం ఏర్పడుతోంది.కావున సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి రహదారుల మరమ్మతులు పూర్తి చేయడంతో పాటు, రోడ్డుపై ఉన్న అక్రమ దుకాణాలు, బోర్డులు తొలగించి ట్రాఫిక్ సౌకర్యాన్ని మెరుగుపరచాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.




# రంజాన్ తోఫాలో రచ్చ...

**ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఆగ్రహం**
**- ఎన్నికైన ప్రజాప్రతినిధులను పక్కన పెట్టారంటూ మండిపాటు**
**- ఆర్డీవోకు మున్సిపల్ పాలకవర్గం వినతిపత్రం**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

ప్రజాస్వామ్యం అంటే ఎన్నికైన ప్రతినిధులను పక్కన పెట్టడమేనా...? అధికారుల తీరుతో ప్రజా పాలనకు మచ్చ పడుతోంది" అంటూ గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పాలకవర్గం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ చైర్ పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్మన్ పద్మాబాయి నర్సింగ్‌తో పాటు కౌన్సిలర్లు కలిసి గజ్వేల్ ఆర్డీవో చంద్రకళ, ఇన్‌చార్జ్ ఎంఆర్వోలకు వినతిపత్రం సమర్పించారు. మున్సిపాలిటీ పరిధిలో జరుగుతున్న ప్రభుత్వ కార్యక్రమాల్లో పాలకవర్గానికి సమాచారం ఇవ్వకపోవడం, ప్రోటోకాల్ పాటించకపోవడం తీవ్ర అభ్యంతరకరమని పేర్కొన్నారు. ప్రభుత్వ యంత్రాంగం ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉండాల్సినప్పటికీ, అధికార పార్టీ నాయకుల ప్రభావానికి లోనై అధికారులు వ్యవహరిస్తున్న తీరు దారుణమని మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నుకోబడిన ప్రతినిధులను పక్కన పెట్టి కార్యక్రమాలు నిర్వహించడం సరైంది కాదని స్పష్టం చేశారు. ప్రత్యేకంగా రంజాన్ తోఫాల పంపిణీ విషయంలో జరిగిన పరిణామాలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మున్సిపల్ పాలకవర్గానికి సమాచారం ఇవ్వకుండా, అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా




పంపిణీ చేయడం పారదర్శకతపై అనుమానాలు కలిగిస్తోందన్నారు. అసలు ఈ తోఫాలు నిరుపేద ముస్లింలకు చేరాల్సి ఉండగా, కొందరు నాయకులు, కార్యకర్తలకే పరిమితమయ్యాయని ఆరోపించారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీలో ముస్లిం మైనార్టీ పేదలకు అందాల్సిన సంక్షేమ ఫలాలు సక్రమంగా చేరడం లేదని, అవి కూడా అధికార పార్టీ వర్గాలకే మళ్లుతున్నాయనే భావన ప్రజల్లో నెలకొన్నదని తెలిపారు. ఇకపై ప్రభుత్వ కార్యక్రమాలు మున్సిపల్ పాలకవర్గానికి సమాచారం ఇచ్చి, ప్రోటోకాల్ ప్రకారం నిర్వహించాలని డిమాండ్ చేశారు. ప్రోటోకాల్ లేని వ్యక్తులు అధికార కార్యక్రమాల్లో పాల్గొనకుండా చూడాలని అధికారులను కోరారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు అతేలి శ్రీనివాస్, మామిడి శ్రీధర్, కాముని మురళి, బొగ్గుల స్వప్న సురేష్, కోట బాబు, గోలి మమతా సంతోష్, కప్పు మమత పోచయ్య, భాగ్యలక్ష్మి కనకసేన, కొలిచెల్మి భవాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి

**రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**వాస్తవం: రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

ప్రజా సమస్యల పరిష్కారానికే ప్రజావాణి నిర్వహిస్తున్నామని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి కలెక్టర్ అర్జీలు స్వీకరించి.. పరిష్కారానికి ఆదేశించారు. మొత్తం 167 అర్జీల రాగా, సంబంధిత అధికారులకు అందజేశారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్ డిఓలు వెంకటేశ్వర్లు, రాధా బాయి, హౌ సింగ్ పీడీ వెంకట మాధవ రావు, తదితరులు పాల్గొన్నారు.

# పశువుల ఆరోగ్యం... రైతుల ఆదాయానికి బలం

**- గజ్వేల్ ప్రజ్ఞాపూర్‌లో నట్టల నివారణ మందుల పంపిణీ**
**- మున్సిపల్ చైర్‌పర్సన్, గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగ్ రావు**

**వాస్తవం : గజ్వేల్ ఆర్ సి**

పశువుల ఆరోగ్యం కాపాడితేనే రైతుల ఆదాయం పెరుగుతుంది అని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గంగిశెట్టి చందన రవీందర్, వైస్ చైర్‌పర్సన్ పద్మాబాయి నర్సింగ్ రావు పేర్కొన్నారు. పట్టణంలోని వెటర్నరీ దవాఖాన సిబ్బంది ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన నట్టల నివారణ మందుల పంపిణీ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై పాడి రైతులకు నట్టల నివారణ మందులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ మాట్లాడుతూ పశుసంవర్ధక రంగం బలోపేతం కావడం రైతుల ఆర్థిక స్థిరత్వానికి కీలకమని అన్నారు. పాడి పశువుల ఆరోగ్యం మెరుగ్గా ఉంటేనే రైతుల కు ఆదాయం పెరుగుతుందని, ఇటువంటి కార్యక్రమాలు గ్రామీణ ఆర్థిక వ్యవస్థ కు బలం చేకూరుస్తాయని పేర్కొన్నారు. పట్టణ సమగ్ర అభివృద్ధితో పాటు పశు సంవర్ధక రంగ పురోగతికి మున్సిపాలిటీ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని స్పష్టం చేశారు. రైతులు పశువుల ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కాముని మురళి, వెటర్నరీ దవాఖాన సిబ్బంది, బీఆర్ఎస్ నాయకుడు శ్రీనివాస్ రెడ్డి, స్థానిక రైతులు పాల్గొన్నారు.





**ఎంపీ రఘునందన్ రావును**

# కలిసిన బిజెపి నాయకులు

**వాస్తవం : మనోహరాబాద్:**

మెదక్ పార్లమెంట్ సభ్యులు మాధవనేని రఘునందన్ రావు జన్మదినాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర బిజెపి నాయకులు నత్తి మల్లేష్ ముదిరాజ్,భాషబోయిన చంద్రశేఖర్ ముదిరాజ్‌లు స్థానిక బిజెపి నాయకులతో కలిసి సోమవారం హైదరాబాదులోని వారి నివాసంలో ఎంపీ రఘునందన్ రావును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరిస్తూ పుష్ప గుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షులు బైరీ శంకర్ ముదిరాజ్,మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు సిగం సత్తయ్య,మనోహరాబాద్ మండల బిజెపి అధ్యక్షులు వెంకటేష్ గౌడ్,దండుపల్లి గ్రామ వార్డు సభ్యులు ఉసిరికపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా జనగణన చేయాలి

**జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి):**

జనగణన-2027ను ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పకడ్బందీగా పూర్తి చేయాలని రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. జనగణన 2027 లో భాగంగా సెన్సస్ మానిటరింగ్ మేనేజ్ మెంట్ సిస్టమ్ పోర్టల్, మొబైల్ యాప్, గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో హౌస్ లిస్టింగ్, బ్లాక్స్ డిజిటల్ విధానంలో సిద్ధం చేయడం, ఎన్యూమరేటర్లు, సూపర్వైజర్ల నియామకం తదితర అంశాలపై చార్జ్ సహాయకులు, సాంకేతిక సహాయకులకు శిక్షణ కార్యక్రమం జిల్లా సమీకృత కార్యాలయం సముదాయంలో సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్' హాజరై మాట్లాడు



తూ...... రాష్ట్రంలో డిజిటల్ విధానంలో జరిగే మొదటి జనగణనని వెల్లడించారు. మొదటి దశలో మే 11 వ తేదీ నుంచి జూన్ 09 వ తేదీ వరకు ఇండ్ల గణన నిర్వహిస్తారని, రెండో దశ ఫిబ్రవరి 2027లో వ్యక్తుల వారిగా సమాచారం సేకరిస్తారని తెలిపారు. ప్రభుత్వ పథకాలను రూపకల్పనకు, వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు ఈశిక్షణలో జిల్లా ప్రణాళిక అధికారి శ్రీనివాసాచారి, గణాంక అధికారి సంపత్, డైరెక్టర్ ఆఫ్ సెన్సెస్ ఆపరేషన్ నుంచి స్టాటిస్టికల్ ఇన్వెస్టిగేటర్స్ శ్రేయ, శిరీష, తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ భీమేశ్వర ఆలయంలో భక్తుల రద్దీ

**వాస్తవం : వేములవాడ**

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తుల రద్దీ నెలకొంది. ఈ సందర్భంగా ఆలయ ముఖ్య కార్యా చరణ అధికారి ఎల్ రమాదేవి ఆల యం లో భక్తులకు అందిస్తున్న సౌక ర్యాలను పరిశీలించారు.దర్శనానికి వచ్చే వృద్ధ భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ర్యాంపును పరిశీలించి, అది ఎలా ఉపయోగపడుతోందని భక్తులను అడిగి తెలుసుకున్నారు. అలాగే ఆలయంలో ఏర్పాటు చేసిన ఉచిత త్రాగునీటి సౌకర్యం సక్రమంగా వస్తుందో లేదో నల్లాను ఓపెన్ ద్వారా పరిశీలించారు. భక్తులు స్వామివారికి కొబ్బరికాయలు కొట్టిన అనంతరం కూర్చొని కొబ్బరి ముక్కలు తినే ప్రదేశాలను కూడా ఈవో పరిశీలించారు.ఆ సమయంలో కొబ్బరి ముక్కలు చిన్నచిన్నగా విరిగి నేలపై పడిపోవడంతో అవి భక్తుల కాళ్లకు గుచ్చుకుని గాయాలు కావడం, ఇన్ఫెక్షన్ వచ్చే ప్రమాదం ఉందని భక్తులకు సూచించారు. అనంతరం అక్కడ ఉన్న కొబ్బరి ముక్కలను స్వయంగా ఏరి వేసి డస్ట్‌బిన్‌లో వేశారు.తదుపరి శానిటేషన్ సిబ్బందిని పిలిపించి ఆ ప్రాంతాన్ని ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు. అలాగే ఆలయంలో ఉన్న రూ.100 శీఘ్ర దర్శనం, రూ.300 అతి శీఘ్ర దర్శనం, రూ.200--500 కోడె టికెట్ల కౌంటర్లను పరిశీలించి టికెట్ల జారీ విధానాన్ని తెలుసుకున్నారు. ఆలయంలోని వివిధ ప్రదేశాలను తిరిగి పరిశీలించి భక్తులకు అందుతున్న సౌకర్యాలపై అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, ఎస్ పి ఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.





## బీజేపీ నాయకుల ముందస్తు అరెస్టులు



**వాస్తవం -ముప్కాల్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, ఎన్నికల హామీల అమలులో వైఫల్యాలను నిరసిస్తూ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బిజెపి జిల్లా అధ్యక్షులు దినేష్ పటేల్ కులాచారి అధ్యక్షతన సోమవారం రోజు ఉదయం జిల్లా కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమానికి ముప్కాల్ మండలం నుండి బయల్దేరి వెళ్తున్న సమయాన కలెక్టరేట్ ముట్టడికి హాజరు కాకుండా ముప్కాల్ పోలీసులు ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. అదుపులో ఉన్న బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మల శ్రీనివాస్, బీజేపీ మండల అధ్యక్షుడు గడ్డం సంతోష్ రెడ్డి తదితరులు ఉన్నారు. అనంతరం సొంత పూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో ఏఎస్సై సురేష్, పోలీసు శాఖ సిబ్బంది పాల్గొన్నారు..

## వేంపల్లి గ్రామంలో పలు పనులను పరిశీలించిన ఎంపీడీవో



**వాస్తవం -ముప్కాల్ :**

ముప్కాల్ మండలం వేంపల్లి గ్రామంలో డ్రైనేజి, ఇందిరమ్మ ఇళ్ళు, నర్సరీలను సోమవారం రోజు ఉదయం ముప్కాల్ ఎంపీడీవో రమేష్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా నర్సరీ లో మరిన్ని పూలు,పండ్ల మొక్కలను నాటాలని సూచించారు. డ్రైనేజి విషయంలో సంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామస్తులకు మంచినీటి సమస్య ఎదురుకాకుండా రోజు రెండు పూటలా నీటిని సరఫరా చేయాలని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు తొందరగా పూర్తి చేసి యజమానులు గృహ ప్రవేశం చేసేలా చర్యలు తీసుకోవాలని సర్పంచ్, సెక్రటరీలకు సూచించారు.కార్యక్రమంలో వేంపల్లి గ్రామ సర్పంచ్ మహేష్ యాదవ్, కార్యదర్శి దేవేందర్,ఫీల్డ్ అసిస్టెంట్ జగదీష్, రామకృష్ణ, బట్టు రాజేశ్వర్ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్ట్



**వాస్తవం : అడ్డగూడూరు :**

అడ్డగూడూరు మండల బిజెపి పార్టీ కార్యకర్తలు, నాయకులను సోమవారం ఉదయం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేశారు. తెలంగాణ బీజేపీ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు ఆధ్వర్యంలో నేడు తలపెట్టిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమంకు వెళ్లకుండా ముందస్తుగా అడ్డగూడూరు పోలీసులు అరెస్టు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిపక్ష నాయకుల గొంతులను అణిచివేస్తుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ననుబోతు సైదులు యాదవ్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలిచ్చి తెలంగాణ ప్రజలను మో సం చేస్తుందని మండిపడ్డారు. తెలంగాణలో ప్రజల సమస్యలపై ప్రభుత్వ తీరును నిరసించే హక్కు కూడా ప్రతిపక్షాలకు లేకుండా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తోందని ఆగ్రహించారు. శాంతియుతంగా నిరసన తెలిపేందుకు వెళ్తున్న బీజేపీ నేతలను అరెస్ట్ చేయడం అప్రజాస్వామికమని హెచ్చరించారు. అరెస్టులు, లాఠీచార్జీలతో ప్రజాసమస్యలపై బీజేపీ చేస్తున్న పోరాటాన్ని అణచివేయలేరని సైదులు పేర్కొన్నారు. అరెస్ట్ అయిన వారిలో బిజెపి తుంగతుర్తి జాయింట్ కన్వీనర్ కురాకుల వెంకటేశ్వరరావు, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి కొత్తోజు నవీన్ కుమార్, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి బోయిని యాకసామి ఉన్నారు.

## అంగన్వాడి భవన నిర్మాణానికి భూమి పూజ

**సర్పంచ్ మన్నె కళ్యాణ్ ముదిరాజ్**



**వాస్తవం : మనోహరాబాద్:**

మనోహరాబాద్ మండలంలోని కోనాయిపల్లి పిటి గ్రామంలో ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న నూతన అంగన్వాడి కేంద్ర భవనానికి సర్పంచ్ మన్నె కళ్యాణ్ ముదిరాజ్ వార్డు సభ్యులతో కలిసి సోమవారం భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీ భవన నిర్మాణాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసి వాడుకలోకి తెస్తామన్నారు.గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు, పంచాయతీ సెక్రటరీ,నాయకులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో విద్య, ఉపాధి హక్కులకై పోరాడుదాం

**ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజు గురు సుఖదేవుల 95 వ వర్ధంతి**

**వాస్తవం : సిరిసిల్ల**




రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ , డెమోక్రటిక్ యూత్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జిల్లా కమిటీల ఆధ్వర్యంలో భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్‌ల వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు గాంతుల మహేష్‌లు మాట్లాడుతూ....దేశ స్వాతంత్రం కోసం అతి చిన్న వయసులోనే ఉరికంబాన్ని ముద్దాడిన మహనీయులు భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవులని అన్నారు. వారి పోరాట స్ఫూర్తితో నేటి ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై పోరాటం చేసి విద్య ఉపాధి హక్కులను సాధించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు జాలపల్లి మనోజ్ కుమార్, శ్రీరాముల సంజన, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ , కార్యదర్శి రమణ, ఐద్వా కార్యదర్శి విమల, ఎస్ఎఫ్ఐ నాయకులు నవీన్, సతీష్, శివ, జశ్వంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ బందిపోటుగా మారిన అమెరికన్ సామ్రాజ వాదాన్ని ఎదిరిద్దాం

**లౌకిక భారతదేశాన్ని కాపాడుకునేందుకు..**
**మతోన్మాద శక్తులను పెకిలిద్దాం**
**భగత్ సింగ్ కోరుకున్న సమసమాజం కోసం**
**కార్మికులు, యువత పోరాడాలి**
**సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట**
**వారసత్వాన్ని కొనసాగిద్దాం**
**సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు**
**భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా**
**సంగారెడ్డిలో "సంకల్ప యాత్ర"**



వాస్తవం : సంగారెడ్డి

ప్రపంచ బందిపోటుగా మారిన అమెరికన్ సామ్రాజ వాదాన్ని ఎదిరిద్దామని, లౌకిక భారతదేశాన్ని కాపాడుకునేందుకు.. మతోన్మాద శక్తులను పెకిలిద్దామని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. ఈరోజు భగత్ సింగ్ వర్ధంతి సందర్భంగా సంగారెడ్డిలో సీఐటీయూ ఆధ్వర్యంలో సంకల్పయాత్ర సంగారెడ్డి పాత బస్టాండ్ నుండి కలెక్టరేట్ దొడ్డి కొమురయ్య విగ్రహం వరకు నిర్వహించడం జరిగింది. భగత్ సింగ్ చిత్ర పటాలతో టీ షర్టులను తొడిగి కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన చుక్క రాములు మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భగత్ సింగ్ కోరుకున్న సమసమాజం కోసం కార్మికులు, యువత పోరాడాలన్నారు. భగత్ సింగ్ పోరాట స్ఫూర్తితో సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాట వారసత్వాన్ని కొనసాగించేందుకు మనమంతా ముందు నిలవాలన్నారు. భగత్ సింగ్ చిన్న వయసులోనే దేశం పట్ల ప్రజల పట్ల మక్కువ పెంచుకున్నాడని తెలిపాడు. స్వాతంత్ర్యం అంటే బ్రిటిష్ పాలకుల నుండి విముక్తి పొందడమే కాదు, సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించాలి. ప్రజలందరూ సామరస్యంతో మానసిక బానిసత్వం నుండి బయటపడిన రోజునే మనం సంపూర్ణ స్వాతంత్ర్యం సాధించినట్లని భావించాడు భగత్ సింగ్ అని గుర్తుచేశారు. మతోన్మాదం పట్ల యువత అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ దేశం లౌకిక దేశంగా ఉండాలని ఆయన పదేపదే ప్రస్తావించాడన్నారు. దోపిడీ పీడన లేని, అసమానతలు లేని సమాజాన్ని సోషలిజం మాత్రమే అందిస్తుందన్నారు. సంపద సృష్టి కర్తలైన కార్మిక, కర్షక వర్గాల ఐక్యత సాధించి దోపిడీ లేని సమసమాజ సమాజాన్ని నిర్మించుకవడం కోసం భగత్ సింగ్ మార్గంలో ప్రయాణిద్దామని కార్మికులు సాధించుకున్న చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ తెచ్చి కార్పొరేట్ శక్తులకు మేలు చేసే విధనాలు రూపొందిస్తున్న పాలకులపై పోరాడుదామని పిలుపుచ్చారు. సామ్రాజ్యవాదాన్ని ప్రతిఘటించి పోరాడిన భగత్ సింగ్ చైతన్య స్ఫూర్తి ఈ దేశానికి అవసరమన్నారు. అమెరికా సామ్రాజ్యవాదం, ఆధిపత్యాన్ని ఎదిరిస్తున్న దేశాలపై యుద్ధాలు ప్రకటిస్తూ, విధ్వంసాలు సృష్టిస్తుంది. దేశాలను ఆక్రమించడమే కాదు, దేశాధ్యక్షులను సైతం ఎత్తుకెళ్లి బంధించడం,లేదా చంపడమే చేస్తుందన్నారు. అంతర్జాతీయ న్యాయ చట్టాలను ఉల్లంఘిస్తుందన్నారు. సామ్రాజ్యవాద వ్యతిరేక పోరాటమే కాదు, ఈ దేశంలో సోషలిస్టు సమాజాన్ని నెలకొల్పుడమే తమ అంతిమ లక్ష్యమని భగత్ సింగ్ ఆశాభావం వ్యక్తం చేశాడనీ గుర్తు చేశారు. దేశ పౌరులుగా నేడు దేశాన్ని పట్టిపీడిస్తున్న మత తత్వ, మతోన్మాద, కార్పొరేట్ రాజకీయాలకు వ్యతిరేకంగా, ప్రపంచాధిపత్యాన్ని ప్రదర్శిస్తున్న సామ్రాజవాదానికి వ్యతిరేకంగా కలసికట్టుగా ఐక్యంగా పోరాడటమే భగత్ సింగ్ కు అర్పించే నిజమైన నివాళి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మల్లేశం, సాయిలు, రైతు సంఘం నేత జయరాజు, సీఐటీయూ నాయకులు మాణిక్, యాదగిరి, ప్రసన్న, వ్యకాస నాయకులు నర్సింలు, వివిధ పరిశ్రమల కార్మికులు పాల్గొన్నారు.

# సహారా ఇండియాలో జమ చేసినవారికి డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

**నేడే ఆర్ డి ఓ కి వినతి పత్రం**
**సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్**




వాస్తవం : సిరిసిల్ల

సహారా ఇండియాలో ప్రజలు జమ చేసుకున్న డబ్బులను తిరిగి వెంటనే ప్రభుత్వం ప్రజలకు అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ముశం రమేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిరిసిల్ల పట్టణంలోని అమృత్ లాల్ శుక్లా కార్మిక భవనంలో సోమవారం విలేకరుల సమావేశంలో ముశం రమేష్ మాట్లాడుతూ....సహారా ఇండియా. యజమాని పేరు సుబ్రతరాయి. ఈయన వేలాది కోట్ల రూపాయలు ప్రజల నుండి ఎక్కువ మిత్తి ఆశ చూపి వసూలు చేశాడు. సహారా కంపెని ఒక్కొక్కరు రూ.50 వేల నుండి 10 లక్షల వరకు జమ చేశారని,సిరిసిల్ల లో సుమారు వేలాదిమందిగా ఉన్నారని, మీరందరు సహారాను నమ్మి మోసపోయారని, సహారా ఇండియా ఆస్తులను ప్రభుత్వం అదుపులోకి తీసుకుందని, వెంటనే ప్రభుత్వం వారికి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు. సిరిసిల్ల ఆర్ డిఓ కార్యాలయంలో మంగళవారం వినతి పత్రాన్ని సమర్పించడం జరుగుతుందని రమేష్ వెల్లడించారు. బాధితులు పాల్గొని విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి. వర్గ సభ్యులు జవ్వాజి విమల, సూరం పద్మ, దాసరి రూప, ఆడెపురజిత, తదితరులు పాల్గొన్నారు.

# అరెస్టులకు భయపడేది లేదు



**తోకల శ్రీనివాస్ రెడ్డి**

వాస్తవం : రాజేంద్రనగర్

అక్రమ అరెస్టులకు భయపడేది లేదని ప్రజల కోసం ఎంత దూరమైనా వెళ్తామని రాజేంద్రనగర్ నియోజకవర్గం బిజెపి పార్టీ ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి అరాచక కమిషన్ల పాలనను వ్యతిరేకిస్తూ రాష్ట్ర నాయకత్వ పిలుపుమేరకు బిజెపి నాయకులు అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా సోమవారం తోకల శ్రీనివాస్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి అసెంబ్లీ ముట్టడికి బయలుదేరుతున్న క్రమంలో పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం గ్యారెంటీ ల పేరుతో 420 హామీల వాగ్దానాలను చేసి ప్రజలను వంచించిందని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై అడిగే ప్రశ్నలపై జవాబు లేక బిజెపి నాయకులను అరెస్టు చేయడం సిగ్గుచేటు అన్నారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెబుతారని వెల్లడించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని లేని పక్షంలో బిజెపి పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు, ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రావుల భాస్కర్, తలారి చిన్న, బబ్లు, శ్రీకాంత్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, బొల్లా రామకృష్ణ, శంకర్ రెడ్డి, హరినాథ్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను త్వరగా పరిష్కరించాలి

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



వాస్తవం : మంచిర్యాల

ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరగా పరిష్కరించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్యతో కలిసి అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. లక్సెట్టిపేట మండలం వెంకట్రావుపేట గ్రామానికి చెందిన రాపల్లి పరమేష్ తనకు కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేయాలని కోరగా, నస్పూర్ మండలం తాళ్లపల్లి గ్రామానికి చెందిన మునిగంటి భాస్కరాచారి భూమి విక్రయానికి ఎన్‌ఓసీ జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. బెల్లంపల్లి పట్టణానికి చెందిన తేజ్ ప్రకాష్ అగర్వాల్ పట్టా పాస్ పుస్తకంలో సవరణ చేయాలని దరఖాస్తు సమర్పించారు. దండేపల్లి మండలం నెల్కి వెంకటాపూర్ గ్రామానికి చెందిన నెల్కి వనజ తన తండ్రి పేరిట ఉన్న భూమిని తనకు తెలియకుండా పట్టా మార్పిడి చేయవద్దని కోరగా, మందమర్రి మండల పరిసర గ్రామాల రైతులు సన్నరకం వడ్లకు బోనస్ డబ్బులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. నస్పూర్ మండలం సింగాపూర్ గ్రామానికి చెందిన మార్త నారాయణ భూమి కోల్పోయినందుకు నష్టపరిహారం ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన ప్రతి దరఖాస్తును క్షేత్రస్థాయిలో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# వర్గల్ సీఐ పై చర్యలు తీసుకోవాలి

## గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి

## సర్పంచ్ కుమారుడిపై దాడి, దూషణలపై మండిపాటు

## పోలీస్, కాంగ్రెస్ కుమ్మక్కు

## మట్టి మాఫియా అడ్డుకట్ట వేయాలని హెచ్చరిక



వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

గజ్వేల్ నియోజకవర్గం లోని వర్గల్ మండల కేంద్రంలో సర్పంచ్ కుమారుడు నాగరాజుపై సీఐ దాడి చేసి దూషించిన ఘటనపై గజ్వేల్ నియోజకవర్గ బిఆర్ఎస్ ఇంచార్జ్ వంటేరు ప్రతాప్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాధ్యులపై వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీఐ ఎందుకు దాడి చేశాడు, ఎవరి ఆదేశాలతో వ్యవహరించాడో స్పష్టం చేయాలని, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, వార్డ్ సభ్యులపై కూడా దాడులు జరిగాయని ఆరోపించారు. సీఐపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూసేకరణ సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని విమర్శించారు. ఎకరానికి రూ.50 లక్షలు ఇస్తామని చెప్పి ఇప్పుడు మాట తప్పుతున్నారని ఆరోపించారు. వర్గల్ మండలంలో కాంగ్రెస్ అనుచరులు మట్టి మాఫియాగా వ్యవహరిస్తూ అక్రమ రవాణాకు పాల్పడుతున్నారని తెలిపారు. దీనిని అడ్డుకునే ప్రయత్నం చేసిన గ్రామపంచాయతీ పాలకవర్గంపై దాడులు చేస్తున్నారని, ఫిర్యాదు చేయడానికి వెళ్లిన వారిపై పోలీసులు అనుచితంగా ప్రవర్తిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీస్ వ్యవస్థ ప్రజలకు న్యాయం చేయాల్సినప్పటికీ కాంగ్రెస్ నాయకులతో కుమ్మక్కై వ్యవహరిస్తోందని విమర్శించారు. దాడి చేసిన సీఐపై వెంటనే చర్యలు తీసుకోవాలని, లేకపోతే కలెక్టర్‌కు ప్రైవేట్ కేసు వేస్తామని హెచ్చరించారు. ఇండస్ట్రియల్ పార్క్ కోసం భూములు ఇచ్చిన రైతులకు ఉపాధి కల్పించాల్సిన సమయంలో కంపెనీల రాకను అడ్డుకోవడం, బెదిరింపులకు పాల్పడడం జరుగుతోందని ఆరోపించారు. మట్టి కొనుగోళ్లలో ఒత్తిళ్లు తెచ్చి అక్రమాలు చేస్తున్నారని తెలిపారు. గజ్వేల్ నియోజకవర్గంలో ప్రోటోకాల్ పాటించకుండా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, వెంటనే దీనిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రజాపాలన పేరుతో అరాచకాలు జరుగుతున్నాయని విమర్శించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ లతా రమేష్ గౌడ్, నాయకులు నాగరాజు, శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో గోటి తలంబ్రాల తయారీ

## ఇల్లంద గ్రామంలో వైభవంగా ఊరేగింపు



వాస్తవం : వర్ధన్నపేట

లోకకళ్యాణార్థం జరిగే శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి వర్ధన్నపేట ఇల్లంద గ్రామం ముస్తాబవుతోంది. శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని, స్వామివారి కళ్యాణంలో అత్యంత విశిష్టమైన గోటి తలంబ్రాల తయారీ కార్యక్రమాన్ని గ్రామ మహిళలు , ఉత్సవ సమితి సభ్యులు అత్యంత భక్తిశ్రద్ధలతో ప్రారంభించారు.ఘనంగా వడ్ల ఊరేగింపు ప్రజలందరి సమక్షంలో వేడుకలు మొదలయ్యాయి. ఇల్లంద గ్రామంలోని పంచముఖ హనుమాన్ ఆలయం నుండి పవిత్రమైన వడ్లను బాజాభజంత్రీలు, మేళతాళాల మధ్య ఊరేగింపుగా శ్రీరామచంద్రస్వామి ఆలయం వరకు తీసుకువచ్చారు. మహిళల మంగళహారతులు, జై శ్రీరామ్ నినాదాలతో గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది.గోటి తలంబ్రాల విశిష్టత ? యంత్రాలతో కాకుండా, భక్తితో ప్రతి బియ్యాన్ని తన గోటితో ఒలిచి తీయడం ఈ సంప్రదాయం వెనుక ఉన్న ప్రత్యేకత. ఆలయానికి చేరుకున్న అనంతరం అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి పూజ ముగిసిన తర్వాత, గ్రామ మహిళలు సమూహంగా కూర్చుని వడ్లను గోటితో వలవడం ప్రారంభించారు. ఇలా ఎంతో నిష్ఠతో తయారు చేసిన తలంబ్రాలను శ్రీరామనవమి రోజున జరిగే సీతారాముల కళ్యాణ మహోత్సవంలో ప్రధానంగా ఉపయోగిస్తారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉత్సవ సమితి సభ్యులు మోడెం కుమారస్వామి, అడుప రాజు,రాయపురం కుమారస్వామి, పెంచాల కుమారస్వామి,చీపురు వెంకటస్వామి, శ్రీకాంత్,జోగుల ఎల్లస్వామి,సట్ల అనిల్,చిన్నపెల్లి శ్రీకాంత్ ,కన్నెబోయిన దుర్గయ్య,బొజ్జ సురేందర్,వేల్పుల కార్తీక్,మంచే విజయ,పోశాల అరుణ,అనుమాస స్వప్న,మురారికర్ సంధ్య,బైరి భాగ్యలక్ష్మి, రాయపురపు సంధ్య,తక్కలపెల్లి సుజాత,అబర్ల నిర్మల, పోశాల ఉపేంద్ర,కొంగ రజిత,పెంచికల హేమలత,బాలగొని మంజుల,సట్ల రేణుక,పెద్దగోని ప్రేమలత,బోయిన శ్రావణి,రజిత,రాధిక,సింధు,కీర్తన,శివాని, విరబోయిన రమ్య,శారదా,ఎడ్ల అరుణ,సట్ల మానస, లింగం స్వప్న, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని తమ భక్తిని చాటుకున్నారు. తమ చేతులతో వలచిన తలంబ్రాలతో సీతారాముల కళ్యాణం జరగడం తమ గ్రామానికి శుభసూచకమని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

# కన్నాపూర్‌లో సిసి రోడ్డును ప్రారంభించిన నాయకులు



వాస్తవం : శంకరపట్నం

శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో సోమవారం ఎన్ ఆర్ జి ఎస్ నిధుల నుండి పది లక్షల రూపాయల సిసి రోడ్డును ప్రారంభించారు. సర్పంచ్ నూనె రమ శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు మాజీ జెడ్పిటిసి బత్తిని శ్రీనివాస్ గౌడ్ చేతుల మీదుగా పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాజేష్, ఉప సర్పంచ్లు నూనె అశోక్, గొట్టే మధు, మాజీ సర్పంచ్ తాటికొండ సదానంద చారి, వార్డు సభ్యులు రెడ్డి మౌనిక, రెడ్డి స్వరూప, ఎలుక పెల్లి సంపత్, దేవునూరి వెంకటేష్, ఆడితం ఐలు కొమురయ్య, నూనె రాజయ్య, నూనె చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబం బాధ్యతగా భావించి ఎస్ఎటి ఆటోలను వినియోగించుకోవాలి



## డిసి సమ్మయ్య

వాస్తవం : రాజేంద్రనగర్

ప్రతి కుటుంబం తమ బాధ్యతగా భావించి చెత్త తరలింపుకు ఎస్ ఎ టి (స్వచ్ఛ ఆటో టిప్పర్) ఆటోలను వినియోగించుకోవాలని అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సమ్మయ్య పిలుపునిచ్చారు. సోమవారం డిసి ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని హైదర్గూడా విజ్ఞాన్ జూనియర్ కళాశాల వద్ద ఉన్న జివిపి పాయింట్ తొలగింపు కార్యక్రమం జరిగింది. అనంతరం ఎస్ ఏ టి ఆటోలో చెత్త వేయని వారి ఇళ్లకు వెళ్లి ఆటోల వినియోగంపై అవగాహన కల్పించారు. ప్రజల భాగస్వామ్యంతోనే మెరుగైన పారిశుద్ధ్య నిర్వహణ జరుగుతుందని ఆయన తెలిపారు. సర్కిల్ పరిధిలోని అన్ని వార్డులలో జిహెచ్ఎంసి సిబ్బంది ర్యాలీలు నిర్వహించి ఇంటింటికి వెళ్లి వీధులలో చెత్త వేయకుండా ప్రజలకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈఈ తిరుపతి, ఏఈ ఆశిష్, జిహెచ్ఎంసి సిబ్బంది పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ బిజెపి నాయకుల అక్రమ అరెస్ట్



వాస్తవం : జూబ్లీహిల్స్

బీజేపీ తెలంగాణ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ హామీలు ఇచ్చిన “6 గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి” అనే డిమాండ్‌తో నిర్వహించిన అసెంబ్లీ ముట్టడి కార్యక్రమం బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.గౌతమ్ రావు ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బిజెపి నాయకులను అరెస్టు చేసి అఫ్జల్ గంజ్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో అరెస్టు అయిన వారిలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.గౌతమ్ రావుతో పాటు జూబ్లీహిల్స్ అసెంబ్లీ బిజెపి సీనియర్ నాయకులు బరిగల జ్ఞానేశ్వర్, పులి రామ్మోహన్, బడుగు సతీష్ పాల్గొన్నారు. ఈ ముట్టడి కార్యక్రమంలో అధిక సంఖ్యలో బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు వ్యక్తి మృతి

వాస్తవం : మనోహరాబాద్

మనోహరాబాద్ మండల పరిధిలోని జీడిపల్లి గ్రామంలో విషాద ఘటన చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఒడిశా రాష్ట్రానికి చెందిన జ్యోతి రంజన్ 36 “సం” జీడిపల్లి గ్రామంలో కూలీ పని చేసుకుంటూ జీవనం సాగించేవాడు.ఆదివారం రాత్రి భోజనం చేసిన అనంతరం మూడు అంతస్తుల భవనం పైకి వెళ్తున్న సమయంలో కాలు జారి కింద పడిపోయాడు.ఈ ఘటనలో తీవ్రంగా రక్త గాయాల పాలయ్యాడు.అర్ధరాత్రి కావడంతో అతనిని ఎవరు గమనించలేదు.సోమవారం ఉదయం రక్త గాయాలతో కిందపడిన జ్యోతి రంజన్ను స్థానికులు గమనించి అతనిని తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరిశీలించి మృతి చెందినట్లు నిర్ధారించారు.విషయం తెలుసుకున్న పోలీసులు మృతుని కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు.మృ తుని కుటుంబ సభ్యులు వచ్చి పిటిషన్ అందజేసిన అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహించి వారికి అప్పగిస్తామని ఎస్ఐ సుభాష్ గౌడ్ తెలిపారు.

# ప్రభుత్వం కార్మిక సంక్షేమానికి కట్టుబడి ఉంది

## తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి

**వాస్తవం : మోత్కూర్**

తెలంగాణ ప్రభుత్వం కార్మికుల సంక్షేమం, భద్రతకు కట్టుబడి పని చేస్తోంది. విధులు నిర్వహిస్తూ ప్రాణాలు కోల్పోయిన అసిస్టెంట్ లైన్‌మ్యాన్ ఓర్సు సురేష్ కుటుంబానికి గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం కింద రూ.1 కోటి బీమా సాయం మంజూరు చేయబడింది. ఈ మొత్తాన్ని ముఖ్యమంత్రి చేతుల మీదుగా చెక్కు అందజేయడం జరిగి, బాధిత కుటుంబ సభ్యుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఓర్సు సురేష్ యాదాద్రి భువనగిరి జిల్లా, మోత్కూర్ మండలంలో విధులు నిర్వహిస్తున్న సమయంలో జరిగిన ప్రమాదంలో మరణించారు. ముఖ్యమంత్రి మాట్లాడుతూ విద్యుత్ ఉద్యోగుల కృషి వల్లే రాష్ట్రంలో నిరంతరాయ విద్యుత్ సరఫరా సాధ్యమైందని, అలాంటి కార్మికులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఈ ఇన్సూరెన్స్ సాధనలో యాదాద్రి భువనగిరి జిల్లా 1104 యూనియన్ ప్రాంతీయ కార్యవర్గం చేసిన కృషికి ఓర్సు సురేష్ కుటుంబ సభ్యులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ చీఫ్ ఇంజనీర్ బాలస్వామి యాదాద్రి భువనగిరి జిల్లా సూపరింటెండింగ్ ఇంజనీర్ కందాల సురేష్ , భువనగిరి డివిజనల్ ఇంజనీర్ సంఘం వెంకటేశ్వర్లు మోత్కూరు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బాలునాయక్ ,1104 యూనియన్ ప్రాంతీయ అధ్యక్షులు పడిగం యాదగిరి జిల్లా కార్యదర్శి సూత్రావే అమర్నాథ్ ,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జోగు వెంకటేశం ,జిల్లా అదనపు కార్యదర్శి పి తిరుమలయ్య ,భువనగిరి డివిజన్ అధ్యక్షులు మీర్జా షకీల్ , డివిజన్ కార్యదర్శి టి రమేష్ రెడ్డి, డివిజన్ కార్యనిర్వాహక అధ్యక్షులు పంపర సత్యనారాయణ, అదనపు కార్యదర్శి బాబు గౌడ్,చౌటుప్పల్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు అల్లే రమేష్, సోమేశ్వర్ రెడ్డి , నంబూరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.



# భక్తిశ్రద్ధలతో జోగినాథుని గరుడ గంగా స్నానం



**వాస్తవం : అందోల్**

భక్తిశ్రద్ధలతో జోగినాథుని గరుడ స్నానం జరిగింది. అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని జోగినాథుని గుట్టపై వెలసిన శ్రీ జోడు లింగాలు జోగినాథుని జాతర అంకురార్పణ స్వామి వారి గరుడగంగ సాయంతో ప్రారంభమైంది. అంతకుముందు ఆలయంలో గణపతి హోమం అన్న ప్రసాద వితరణ జరిగింది. జోగి నాథ స్వామిని పల్లకిలో తీసుకొని భక్తులు మంజీరా నది లో గరుడ గంగా స్నానం చేయించారు. వారం రోజులపాటు జరిగే జాతరలో ఏప్రిల్ 1న లంకదాహనం తో ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి చిట్టిబాబు, ఆలయ కమిటీ సభ్యులు జాతర ఉత్సవా కమిటీ సభ్యులు మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

# క్రీడాకారులకు బీజేపీ నేతల అభినందనలు

**వాస్తవం : మోత్కూర్**

భారతీయ జనతా పార్టీ జాతీయ ఓబీసీ మోర్చా అధ్యక్షులు డాక్టర్ కే లక్ష్మణ్ ఆధ్వ ర్యంలో నిర్వహించినటువంటి భువనగిరి పార్లమెంట్ లో జరిగిన "ప్రధానమంత్రి సంసద్ ఖేల్" మహోత్సవంలో భాగంగా కబడ్డీ, వాలీబాల్, క్రికెట్,కోకో మరియు క్రీడల్లో ప్రథమ, ద్వితీయ బహుమతులు కైవసం చేసుకున్న క్రీడాకారులకు భువనగిరిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా గారి చేతుల మీదుగా ప్రథమ ద్వితీయ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా మోత్కూర్ మండల్ దత్తప్పగూడ గ్రామానికి చెందిన క్రీడాకారులు,



వాలీబాల్ ప్రథమ బహుమతి, కబడ్డీ ద్వితీయ బహుమతి, గెలుచుకున్న సందర్భంగా 75000 నగదు అందజేశారు. వారందరికీ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తుంగతుర్తి ఇన్చార్జ్ కడియం రామచంద్రయ్య ,సూర్యాపేట జిల్లా అధ్యక్షురాలు చల్లా శ్రీరత్ రెడ్డి, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షులు గూడే మధుసూదన్ యాదవ్ ఉపాధ్యక్షులు గుంటి సతీష్ రాధారపు మల్లేష్ తదితరులు ప్రత్యేక హార్దిక శుభాకాంక్షలు తెలిపారు.

# పాఠ్యాంశాలలో భగత్ సింగ్ జీవిత చరిత్రను చేర్చాలి




## కన్య గారి నరసింహారెడ్డి

**వాస్తవం : రాజేంద్రనగర్**

విప్లవ వీరుడు భగత్ సింగ్ జీవిత చరిత్రను విద్యార్థుల పాఠ్యాంశాలలో చేర్చాలని ఏఐవైఎఫ్ ఉమ్మడి రంగారెడ్డి జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి కన్య గారి నర్సింహారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం భగత్ సింగ్, రాజ్ గురు, సుకుదేవుల వర్ధంతి సందర్భంగా ఏఐవైఎఫ్ రాజేంద్రనగర్ మండల సమితి ఆధ్వర్యంలో సిపిఐ కార్యాలయంలో ఆ పార్టీ నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఎదుర్కొని సెక్యులర్, ప్రజాస్వామ్య విలువలను కాపాడడం ద్వారానే భగత్ సింగ్ కు నిజమైన నివాళిని అర్పించిన వారమవుతామని నరసింహారెడ్డి అన్నారు. బ్రిటిష్ వలస పాలకులపై వీరోచిత పోరాటం చేసిన భగత్ సింగ్ జీవిత చరిత్రను విద్యార్థుల పాఠ్యాంశాలలో చేర్చాలని డిమాండ్ చేశారు.

# ముగిసిన ఎన్,ఎస్,ఎస్, వేసవి శిక్షణ తరగతులు

# సామాజిక సేవలో విద్యార్థులు ముందు ఉండాలి

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల ఇంచార్జ్ ప్రిన్సిపల్ డా. ఎస్. నరేందర్ రెడ్డి

**వాస్తవం : జైపూర్**

సిరిపురం మధుకర్ మార్చి 23: ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల ఎన్.ఎస్.ఎస్, విభాగం ఆధ్వర్యంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న వేసవి కాలం ప్రత్యేక శిక్షణ తరగతులు సోమవారం ముగిసాయి, ఎన్,ఎస్,ఎస్, శిక్షణ తరగతుల లో భాగంగా చివరి రోజున ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యార్థులు పరిశుభ్రత కార్యక్రమం నిర్వహించి, అనంతరం పాత మంచిర్యాలలోని సాయిబాబా ఆలయానికి వెళ్లి ఆలయ పరిసరాలను శుభ్రపరిచి, స్థానిక నివాస గృహాలకు వెళ్లి సామాజిక ఆర్థిక సర్వే నిర్వహించారు, శిక్షణా తరగతుల కు ముఖ్యఅతిథిగా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల, సంక్షేమ శాఖ, మంచిర్యాల నుండి విచ్చేసిన విజయ, విద్యార్థులకు భ్రూణ హత్యలు, బాల్య వివాహాలు, సమాజంలో జరుగుతున్న అనేక అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు, ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ డా. ఎస్. నరేందర్ రెడ్డి, మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సామాజిక బాధ్యతగా, సమాజంలో తమ వంతు పాత్ర పోషించాలని, సమాజానికి సేవ చేయడం గొప్ప విషయమని, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని, ఏదైనా తమ దృష్టికి వస్తే దానిని పెద్దల దృష్టికి తీసుకొని వెళ్లి పరిష్కారం దిశగా కృషి చేయాలని, విద్యార్థులు మంచి లక్షణాలను అలవర్చుకొని సమాజానికి మేలు చేసి, జీవితంలో ఉన్నత స్థానాలకు వెళ్లాలని ఆకాంక్షించారు, ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు డా. ఏం. కుమారస్వామి, డా. కె. రాజయ్య, ఎన్ సి సి ఆఫీసర్ జాడి మహేష్ కుమార్, పాల్గొన్నారు.






# జిల్లా కోర్టుకు బాంబు బెదిరింపు



### ఈ-మెయిల్ ద్వారా హెచ్చరిక
### రంగంలోకి బాంబు స్క్వాడ్
### కోర్టు ప్రాంగణంలో తనిఖీలు

వాస్తవం : సిరిసిల్ల

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రధాన న్యాయస్థానానికి గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బాంబు బెదిరింపు రావడంతో సోమవారం ఉదయం తీవ్ర కలకలం రేగింది.కోర్టు అధికారిక ఈ-మెయిల్‌కు పంపిన సందేశంలో దుండగులు కోర్టు ప్రాంగణంలో బాంబు పెట్టినట్లు, అది పేల్చివేస్తామని హెచ్చరించారు.ఈ మెయిల్‌ను గమనించిన కోర్టు సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులు, పోలీసులకు సమాచారం అందించారు.సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కోర్టు ప్రాంగణాన్ని పూర్తిగా తమ ఆధీనంలోకి తీసుకున్నారు.తదుపరి చర్యగా డాగ్ స్క్వాడ్, బాంబు డిస్పోజల్ బృందాలు రంగంలోకి దిగాయి. కోర్టు గదులు, పరిసర ప్రాంతాలు, వాహనాల పార్కింగ్ ప్రాంతాల్లో గంటల తరబడి విస్తృతంగా తనిఖీలు నిర్వహించారు.పరిస్థితిని పూర్తిగా అదుపులోకి తీసుకునేందుకు భద్రత ఏర్పాట్లు కట్టుదిట్టం చేశారు.

# నిరుపయోగంగా 104 అంబులెన్స్



వాస్తవం : వేములవాడ

వేములవాడ పట్టణంలోని ఓల్డ్ అర్బన్ కాలనీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో 104 అంబులెన్స్ వాహనం నిరుపయోగంగా మారింది. సరైన నిర్వహణ, మరమ్మతులు లేకపోవడంతో 104 వాహనం నిరుపయోగంగా మారడంతో కొంతకాలంగా వాహనాన్ని పక్కన పెట్టారు. దీంతో 104 వాహనంపై చెత్త పేరుకుపోయి శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి ఏర్పడింది. సంబంధిత అధికారులు స్పందించి వాహనానికి తగిన మరమ్మతులు చేయించి, ఉపయోగంలోకి తీసుకురావాలని స్థానికులు కోరుతున్నారు.

# భక్తిశ్రద్ధలతో జోగినాధుని గరుడ గంగా స్నానం



వాస్తవం : అందోల్

భక్తిశ్రద్ధలతో జోగినాధుని గరుడ స్నానం జరిగింది. అందోల్ జోగిపేట మున్సిపల్ పరిధిలోని జోగినాధుని గుట్టపై వెలసిన శ్రీ జోడు లింగాలు జోగినాధుని జాతర అంకురార్పణ స్వామి వారి గరుడగంగ సాయంతో ప్రారంభమైంది. అంతకుముందు ఆలయంలో గణపతి హోమం అన్న ప్రసాద వితరణ జరిగింది. జోగి నాథ స్వామిని పల్లకిలో తీసుకొని భక్తులు మంజీరా నదిలో గరుడ గంగా స్నానం చేయించారు. వారం రోజులపాటు జరిగే జాతరలో ఏప్రిల్ 1న లంకదాహనంతో ముగుస్తుంది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి చిట్టిబాబు, ఆలయ కమిటీ సభ్యులు జాతర ఉత్సవా కమిటీ సభ్యులు మత్స్య కార్మికులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ కాంగ్రెస్ సంక్షేమ పథకాలు

### రూ.5.41 కోట్లతో గ్రామాభివృద్ధికి శ్రీకారం
### వర్గల్ మండలం మజీద్‌పల్లిలో శంకుస్థాపన
### గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి

ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడం, గ్రామీణ ప్రాంతాల సమగ్ర అభివృద్ధి మా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తుంకుంట నర్సారెడ్డి అన్నారు. వర్గల్ మండలం మజీద్‌పల్లిలో సోమవారం సీసీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నియోజకవర్గంలోని గ్రామాల్లో రూ.5.41 కోట్ల వ్యయంతో సీసీ రోడ్లు, మురికి కాల్వల నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ చెన్నయ్యతో కలిసి పనులకు శ్రీకారం చుట్టారు. పార్టీలకు అతీతంగా అభివృద్ధికి పెద్దపీట వేస్తూ అన్ని గ్రామాలకు మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో రహదారులు, కాల్వల నిర్మాణంతో ప్రజలకు సౌకర్యాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు. రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని చెబుతూ, రూ.2 లక్షల వరకు పంట రుణమాఫీ, సన్న ధాన్యానికి రూ.500 బోనస్ అందిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అలాగే రూ.9 వేల కోట్ల రైతు భరోసా నిధులు విడుదల చేసి రైతులకు నేరుగా ఆర్థిక మద్దతు అందిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణీతో పాటు ఆరు గ్యారంటీల్లో భాగంగా సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ మోహన్, ఉప సర్పంచ్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.



# గాలికుంటు వ్యాధిపై రైతులకు అవగాహన

### టీకాల పంపిణీ కార్యక్రమం

వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని బయ్యారం, ప్రతాపగిరి గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పశువులకు టీకాలు వేయడంతో పాటు రైతులు, పశుపోషకులకు వ్యాధి నివారణపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గాలికుంటు వ్యాధి తీవ్రత, టీకాల ప్రాముఖ్యత గురించి వివరించారు. టీకాలు వేయించకపోతే పశువులకు కలిగే నష్టాలను కూడా రైతులకు తెలియజేశారు. ముఖ్యంగా పాల ఉత్పత్తి తీవ్రంగా తగ్గిపోవడం, పశువులు ఆహారం తినలేక బలహీనమవడం, నోరు మరియు కాళ్లలో పుండ్లు రావడం వల్ల నడవలేకపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయని చెప్పారు. చిన్న దూడలకు ఈ వ్యాధి అత్యంత ప్రమాదకరమై, కొన్ని సందర్భాల్లో ప్రాణనష్టం కూడా సంభవిస్తుందని హెచ్చరించారు.బయ్యారం సర్పంచ్ ఇనుగాల లింగయ్య, ఉపసర్పంచ్ శ్రీనివాస్ గౌడ్ పశువులను టీకాల కేంద్రాలకు తరలించడంలో సహకరించారు. రైతులకు ముందస్తు సమాచారం అందించి, పశువులను బయటకు విడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రతి రైతు తన పశువులకు తప్పనిసరిగా టీకాలు వేయించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు సాగే మహేష్, పసుల సురేందర్ పశువైద్యాధికారి డాక్టర్ జి. రమేష్, డాక్టర్ ధీరజ్, పశువైద్య సహాయకులు తుంగల రాజశేఖర్, సుల్తానా బేగం, పశుమిత్ర నజీమా, గోపాలమిత్ర చిట్యాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ

వాస్తవం : కాటారం

కాటారం మండలంలోని గుండ్రాత్‌పల్లి గ్రామ అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ తోటపెల్లి సావిత్రి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో చిన్నారులకు కొత్త దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ- చిన్న పిల్లలకు కన్నతల్లి తర్వాత అంగన్వాడీ టీచర్ తల్లి వంటి వారని పేర్కొన్నారు. పిల్లలను ప్రేమగా చూసుకుంటూ ప్రాథమిక విద్య అందించడంలో టీచర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. చిన్నారులకు పౌష్టికాహారం అందించడంతో పాటు మెరుగైన వసతులు కల్పించడం తమ లక్ష్యమని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలు చిన్నారుల ఆరోగ్యాభివృద్ధి, విద్యాభ్యాసానికి కీలక వేదికలుగా నిలుస్తున్నాయని, చిన్నతనం నుంచే చదువుపై ఆసక్తి పెంపొందించడంలో ఇవి సహాయపడుతున్నాయని వివరించారు.కార్యక్రమం అనంతరం నూతన సర్పంచ్, ఉపసర్పంచ్‌లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఎనగంటి స్నేహలత, వార్డు సభ్యులు రజిత, వివో సంధ్య, సీఏ భవాని, శ్రీనివాస్, సంతోషం దేవేందర్ రెడ్డి, మహేందర్, అంగన్వాడీ టీచర్ వెంకటలక్ష్మి, ఆయా పోచక్క తదితరులు పాల్గొన్నారు.అదేవిధంగా, మండలంలోని మద్దులపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని అంగన్వాడీ కేంద్రంలో కూడా చిన్నారులకు ఉచిత దుస్తుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ గుండెపు రమేష్ పిల్లలకు దుస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ పాడి రమేష్, పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్, అంగన్వాడీ టీచర్ స్వరూప, అంగన్వాడీ హెల్పర్ ఉషోదయ, పిల్లల తల్లిదండ్రులు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.





# సిర్సపల్లిలో డంపింగ్ యార్డ్‌కు వ్యతిరేకంగా భారీ నిరసన

## మద్దతు ప్రకటించిన బీసీ జేఏసీ నాయకులు



వాస్తవం : శంకరపట్నం

సిర్సపల్లిలో డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దు కొరకై ఐక్య పోరాటంలో సిర్సపల్లి గ్రామ సర్పంచ్ పోల్సాని రామారావు ఆధ్వర్యంలో సోమవారం సిరసపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న హుజురాబాద్ బీసీ జేఏసీ గౌరవ అధ్యక్షుడు చందుపట్ల జనార్దన్, అధ్యక్షుడు సందేల వెంకన్న మాట్లాడుతూ డంపింగ్ యార్డ్ నిర్మాణ రద్దు కొరకై సిరసపల్లి గ్రామ ప్రజలు ముందుకు వచ్చి నిరసన కార్యక్రమం నిర్వహించడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేశారు. డంపింగ్ యార్డ్ నిర్మాణమూలంగా హుజురాబాద్ పట్టణముతో పాటు మండలంలోని దాదాపు 20 గ్రామాల వరకు వాతావరణ కాలుష్యానికి గురై ప్రజల ఆరోగ్య పరిస్థితి దెబ్బ తినడంతో పాటు ఇక్కడ పరిసరాలు ప్రమాదానికి గురయ్యే అవకాశం ఉన్నందున ఇట్టి నిర్మాణాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దు కొరకు పార్టీలకతీతంగా ప్రజా ప్రతినిధులు అఖిలపక్షాల నేతలు ముఖ్యంగా స్థానిక ఎంపీ, ఎమ్మెల్యే ప్రాతినిధ్యం వహించి డంపింగ్ యార్డ్ నిర్మాణం వలన కలిగే ఇబ్బందులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లడంలో తగిన చొరవ తీసుకొని డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దయేంతవరకు హుజురాబాద్ ప్రాంత ప్రజల పక్షాన పోరాటం చేయాలని కోరారు. డంపింగ్ యార్డ్ నిర్మాణం రద్దు కొరకు ఐక్య పోరాట సమితి తీసుకొనే ప్రతి పోరాట కార్యక్రమానికి బీసీ జేఏసీ ఎల్లవేళలా మద్దతుగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరాట సమితి నాయకులు పల్లల ఈశ్వర్ రెడ్డి, ఎడవెల్లి కొండాల్ రెడ్డి, రాజపల్లి సర్పంచ్ కట్కూరి మల్లారెడ్డి, గుడిపాటి జయపాల్ రెడ్డి, హనుమంతరావు, మున్సిపల్ కౌన్సిలర్ మహమ్మద్ ఖలీద్ హుస్సేన్, వివిధ గ్రామాల సర్పంచులు, వార్డ్ మెంబర్లు, ప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, తడిక మల్ల శేఖర్, ఆడెపు సురేందర్, కళ్లెపు రాఘవరావు ,ఉప సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు వన్నాల శివాజీ, జనగాం రాజు, బీసీ జేఏసీ నాయకులు ఇప్పకాయల సాగర్, చిలుక మారి శ్రీనివాస్,ఉప్పు శ్రీనివాస్ బెల్లి రాజయ్య, ఆకుల సదానందం, మార్త రవి, మాదుగుల ఓదెలు, మంచి కట్ల విజయ్, జూపాక నర్సింహా చారి, గోస్కుల మధుకర్, సిర్సపల్లి గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యాసంగి పంటలో వరికి బోనస్ ఎప్పటిలోపు చెల్లించాలి

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు సమాధానం చెప్పడం లేదు రైతులకు మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

కాంగ్రెస్ ప్రభుత్వానికి మేము డిమాండ్ చేస్తున్నాము కోటపల్లి మండల బి.ఆర్.ఎస్ సోషల్ మీడియా బాపు నాయక్ తెలంగాణ రాష్ట్రంలో వరి కొనుగోలు కేంద్రాలను త్వరగా ప్రారంభించాలని సన్న వడ్లకు బోనస్ బకాయిలు రూపాయలు 1200 కోట్లు ఎప్పుడు చెల్లిస్తారో చెప్పాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ లికోటపల్లి మండల బి ఆర్ ఎస్ సోషల్ మీడియా బాపు నాయక్ వచ్చే లో వరి వెయ్యాలా వద్దా అనే దానిపై స్పష్టత ఇవ్వాలని యాసంగిలో పండించిన వడ్లను కుంటారో లేదో చెప్పాలని ఆయన కోరాడు

# స్వాతంత్ర సమరయోధులు భగత్ సింగ్, రాజు గురు, సుఖ్ దేవ్‌లకు సిపిఎం ఆధ్వర్యంలో ఘనంగా నివాళి



వాస్తవం : చెన్నూర్ ఆర్సి

దేశ భవిష్యత్తు కోసం ప్రాణాలను పణంగా పెట్టి ఉరి కంబాలను ముద్దాడిన వీరులు భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల స్మారక వర్ధంతిలు చెన్నూరు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో విప్లవ వీరుడు భగత్ సింగ్, రాజు గురు, సుఖదేవ్,95వ వర్ధంతిలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బోడంకి చందు సిపిఎం చెన్నూరు మండల కార్యదర్శి హాజరై మాట్లాడుతూ దేశ స్వాతంత్ర సమరంలో యువతకు మార్గదర్శకులుగా నిలిచిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల ఆశలను నేటి యువత ముందుకు తీసుకువెళ్లాల్సిన అవసరం ఉందని ఆయన చెప్పారు. సామాజిక న్యాయం, లౌకికత్వం ,సమానత్వం కోసం పోరాడిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ ల త్యాగం పూర్తిగా విస్మరిస్తున్నారు. దేశంలో పెరుగుతున్న నిరుద్యోగం విద్యారంగంపై దాడులు ప్రజాస్వామ్య హక్కులపై జరుగుతున్న దాడుల నేపథ్యంలో భగత్ సింగ్, రాజ్ గురు సుఖదేవ్ ల ఆలోచనలు నేడు మరింత అవైశక్యంగా మారాయని వారు తెలిపారు. యువత సమాజ మార్పు కోసం చైతన్యవంతంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. సమాజానికి పట్టిపీడిస్తున్న గంజాయి డ్రగ్స్ బెట్టింగ్ యాప్స్ తో యువత పెడదొరనులు పడుతున్నారని వాటికి వ్యతిరేకంగా విద్యార్థి యువత, మహిళలు, కార్మిక వర్గం నడుం బిగించాలని సూచించారు. సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా, మతోన్మాదానికి వ్యతిరేకంగా , మరియు పెట్టుబడిదారీ విధానానికి వ్యతిరేకంగా పేదలు, కార్మికులు, యువత, మహిళలు భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమారాణి, సరిత, యామిని తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన టెలికం బోర్డు మెంబర్ బీజేపీ జిల్లా నాయకులు బైండ్ల కుమార్



వాస్తవం : శేర్లింగంపల్లి

మెదక్ పార్లమెంట్ సభ్యులు ఎం రఘునందన్ రావు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగిందిఈ సందర్భంగా బైండ్ల కుమార్ మాట్లాడుతూ మెదక్ పార్లమెంట్ సభ్యులుగా గెలుపొందిన తర్వాత ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరిస్తూ మెట్రో రైలును సాధించడం జరిగింది.విద్యార్థుల కోసం నవోదయ విద్యాలయాలు ప్రజా సమస్యలను పరిష్కరిస్తూ ముందుకు సాగుతున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో బంధుమిత్రులతో కలిసి ఆనందంగా జీవించాలని ప్రజా జీవితంలో తిరుగులేని నాయకుడిగా వెలుగొందాలని మరిన్ని పదవులు పొంది ప్రజాసేవకు మారుపేరుగా నిలవాలని కోరుకుంటున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో గిరిజన మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంగడి బాలరాజు దిశా కమిటీ మెంబర్ సుజాత,శిరీష తదితరులు పాల్గొనడం జరిగింది.

# శ్రీరామనవమిలో శ్రీ సీతారాముల కళ్యాణానికి ఏర్పాట్లు



వాస్తవం : వేములవాడ రూరల్

వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 27న శ్రీ సీతారాముల కళ్యాణోత్సవానికి విస్తృత ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ పార్కింగ్ ప్రాంగణంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివార్చన వేదికపై శ్రీ సీతారాముల వారి కళ్యాణోత్సవం నిర్వహించనున్నారు. భక్తులు సౌకర్యంగా కళ్యాణోత్సవాన్ని వీక్షించేందుకు 15 సెక్టార్లుగా విభజించి ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.ఈ కార్యక్రమాన్ని భక్తులు స్పష్టంగా వీక్షించేందుకు ఎల్ ఈడి స్క్రీన్ ల ఏర్పాటు చేయనున్నారు. అలాగే భద్రతా దృష్ట్యా బ్యారికేడ్లు, ఏర్పాటు చేయడంతో పాటు భక్తులు నడవడానికి గ్రీన్ మ్యాట్లు పరచనున్నారు.భక్తుల కోసం త్రాగునీరు, మజ్జిగ వంటి పానీయాలు అందుబాటులో ఉంచనున్నారు. కళ్యాణోత్సవం అనంతరం స్వామివారిని దర్శించుకునేందుకు ప్రత్యేక క్యూలైన్ లు ఏర్పాటు చేస్తున్నారు.అదేవిధంగా ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చలువ పందిళ్లు, టెంట్లు, విద్యుత్ దీపాలు, కూలర్లు ఏర్పాటు చేయడంతో పాటు భక్తులకు స్వామివారి అన్నప్రసాదం పంపిణీ కూడా నిర్వహించనున్నారు.శ్రీ సీతారాముల కళ్యాణోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని ఆలయ ముఖ్య కార్యాచరణ అధికారి ఎల్ రమాదేవి ఆలయ ఉద్యోగులకు సూచించారు.



# బీసీ సబ్ ప్లాన్ అమలుకు శేర్లింగంపల్లిలో టీఆర్‌పి భారీ ధర్నా

వాస్తవం : శేర్లింగంపల్లి

తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షులు తీన్మార్ మల్లన్న గారి ఆదేశాల మేరకు,రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారి రమేష్ యాదవ్,జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గంలో భారీగా ధర్నా నిర్వహించారు.బీసీ సబ్ ప్లాన్‌ను తక్షణమే అమలు చేయాలి, కామారెడ్డి డిక్లరేషన్‌ను వెంటనే అమలుపరచాలి అనే డిమాండ్లతో అల్విన్ ఎక్స్ రోడ్ వద్ద ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,ప్రభుత్వం బీసీలకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా మోసం చేస్తోందని విమర్శించారు.ప్రతి సంవత్సరం ?20,000 కోట్లు కేటాయిస్తామని చెప్పి,కేవలం ?12,511 కోట్లు మాత్రమే కేటాయించడం బీసీలను మోసం చేయడమేనని మండిపడ్డారు.బీసీల హక్కుల కోసం తెలంగాణ రాజ్యాధికార పార్టీ పోరాటం కొనసాగుతుందని,ప్రభుత్వం వెంటనే స్పందించి సబ్ ప్లాన్ అమలు చేయకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య నాయకులు, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బండారు రమేష్ యాదవ్,సీనియర్ నాయకులు పటేల్ కృష్ణ, జిల్లా మహిళా అధ్యక్షురాలు బండారు విజయలక్ష్మి,జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ నర్సింగ్ ముదిరాజ్,మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్ల వాసుకి,ఉపాధ్యక్షులు పొనుగోటి సందీప్, అధికార ప్రతినిధి శంకరొళ్ల సురేష్ ముదిరాజ్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# అమరులత్యాగాల ఫలితమే దేశస్వాతంత్ర్యం



వాస్తవం : చందుర్తి

చందుర్తి మండలం సనుగుల గ్రామ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో భగత్ సింగ్, రాజ్ గురు, సుఖ్ దేవ్ ల చిత్ర పటాలకు సోమవారం పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు ముఖేష్ కటుకూరి మాట్లాడుతూ ...భారతదేశ స్వాతంత్ర్య కోసం ప్రాణ త్యాగాలు చేసి మనషులని చంపగలరేమో కాని వారి ఆదర్శాలను చంపలేరని అసువులను తృణప్రాయంగా వదిలిన ఎందరో నాయకుల ఫలితమే మన దేశ స్వాతంత్ర్యమని అన్నారు.దేశ స్వాతంత్ర్య సమరంలో త్యాగం చేసిన అమర వీరులు భగత్ సింగ్, శివరామ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల వర్ధంతి సందర్భంగా స్మరించుకోవడం అంటే దేశ స్వాతంత్ర్య సంగ్రామాన్ని మననం చేసుకోవడమని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు మేకల పద్మ, కోరెపు శ్రీనివాస్, నాతరి నాగమణి, చింతల హరిప్మ, ఎగోళం మాదవి, యాస నవ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకుల ముందస్తు అరెస్టు

## మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్

వాస్తవం : మనోహరాబాద్

అక్రమ అరెస్టులతో ప్రజల సమస్యల కొరకు ప్రశ్నించే గుంపులను ఎప్పటికీ ఆపలేరని బిజెపి మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ అన్నారు.తెలంగాణ రాష్ట్రాన్ని భ్రష్టు పట్టిస్తూ, ప్రజల బ్రతుకులను ఆగం చేస్తూ,భావితరాల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వ అవినీతి,అరాచక పాలనను నిలదీస్తూ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు పిలుపుమేరకు సోమవారం అసెంబ్లీ ముట్టడి కార్యక్రమానికి బయలుదేరుతున్న మనోహరాబాద్ బిజెపి నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్రమ అరెస్టులతో ప్రశ్నించే గొంతులను అడ్డుకోలేరని ప్రభుత్వం పై మండిపడ్డారు.




అరెస్టు అయిన వారిలో జేపీ మండల అధ్యక్షులు బక్క వెంకటేష్ గౌడ్ తో పాటు మాజీ మండల అధ్యక్షులు నరేందర్ చారి,ఉపాధ్యక్షులు చాకలి మల్లేష్,నాయకులు కొత్తూరు మల్లేష్ ముదిరాజ్,కుంట మహేష్,ఎర్ర కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఆదివాసి గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి



## తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్‌పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్

వాస్తవం : మంచిర్యాల

ఆదివాసి గిరిజనుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి సారించడం జరుగుతుందని తెలంగాణ మానవ హక్కుల కమిషన్ చైర్ పర్సన్ డా. జస్టిస్ షమీమ్ అక్తర్ తెలిపారు. సోమవారం జన్నారం మండలంలో గిరిజనులకు అందిస్తున్న విద్య, వైద్య సేవలు మరియు అభివృద్ధి కార్యక్రమాల అమలును ఆమె అధికారులతో కలిసి పరిశీలించారు.గిరిజన ఆశ్రమ ఉన్నత పాఠశాల మరియు ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి సదుపాయాలను సమీక్షించారు. విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు కూడా ముఖ్యమని, పౌష్టికాహారం, శుద్ధమైన త్రాగునీరు అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు. అలాగే ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, అవసరమైన మందులు అందుబాటులో ఉంచాలని వైద్య సిబ్బందిని ఆదేశించారు.అనంతరం కవ్వాల్ వెదురు ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని సందర్శించి అక్కడ తయారు చేస్తున్న ఉత్పత్తులను పరిశీలించారు. అడవిలో లభించే వనరులను వినియోగించి గిరిజనుల జీవనోపాధి మెరుగుపడేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) శ్రీనివాసరావు, డీటీడీఓ రమాదేవి, ఏటీడీఓ సురేష్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# పాడి రైతులు పశువులకు తప్పనిసరిగా టీకా వేయించాలి

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : మంచిర్యాల

పాడి రైతులు తమ పశువులకు తప్పనిసరిగా గాలికుంటు వ్యాధి నివారణ టీకా వేయించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయం ఆవరణలో జిల్లా పశుసంవర్ధక, పశు వైద్య శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ ఉచిత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల సంచార వాహనాన్ని జిల్లా పశువైద్య శాఖ అధికారి యాకుబ్ రెడ్డితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పాడి రైతుల ఆర్థిక అభివృద్ధి, పశువుల సంక్షేమం దిశగా ప్రభుత్వం గాలికుంటు వ్యాధి నివారణ టీకాల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు. మార్చి 10వ తేదీ నుండి ఏప్రిల్ 9వ తేదీ వరకు 8వ విడత గాలికుంటు వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.పాడి పశువులు, మేకలు, గొర్రెలు, పౌల్ట్రీ ఫారాలలో గాలికుంటు వ్యాధి నివారణ దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో పశు వైద్యాధికారులు అందుబాటులో ఉన్నారని, పాడి రైతులు తమ పశువులకు ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# టీపీఎస్ ఏర్పాటుకు పరిశీలించిన జిల్లా కలెక్టర్

## సిరిసిల్ల ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సందర్శన

వాస్తవం : రాజన్న సిరిసిల్ల ప్రతినిధి

తెలంగాణ పబ్లిక్ స్కూల్ (టీపీఎస్) ఏర్పాటుకు రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సోమవారం పరిశీలించారు. రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జిల్లా కలెక్టర్ సందర్శించారు.ఈ సందర్భంగా విద్యాలయంలో స్కూల్, జూనియర్ కళాశాల కొనసాగుతుండగా, పరిశీలించి విద్యార్థుల సంఖ్య, ఎన్ని గదులు, ఎంత విస్తీర్ణంలో ఉందో ఆరా తీశారు. గ్రౌండ్, కంప్యూటర్ ల్యాబ్ కూడా పరిశీలించారు.ఈ పరిశీలనలో జిల్లా విద్యాధికారి డాక్టర్ బి జగన్ మోహన్ రెడ్డి, తహసీల్దార్ మహేష్ కుమార్,ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## గిగ్ కార్మికుల సంక్షేమం, న్యాయవాదుల రక్షణ

# బిల్లులకు ఆమోదం



**అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక బిల్లులకు ప్రభ్వుత్వం అమోదం తెలిపింది. విద్వేష పూరిత ప్రసంగాల నిరోధక బిల్లు, గిగ్ కార్మికుల సంక్షేమం బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలానే.. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించేందుకు ప్రభుత్వం ఒకే చెప్పింది.తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు, కుల గణనపై స్వతంత్ర నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికను కేబినెట్ ఆమోదించింది. విద్యాలయాల్లో కుల వివక్షను నియంత్రించేందుకు రోహిత్ వేముల చట్టం విధివిధానాల రూపకల్పన కోసం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.**

**విద్యాలయాల్లో కుల వివక్షను నియంత్రించేందుకు ఉద్దేశించిన రోహిత్ వేముల చట్టం విధివిధానాల రూపకల్పనకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం. మంత్రివర్గం ఉప సంఘం సభ్యులుగా దామోదర రాజనరసింహ, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఎంపికయ్యారు.**



**హైదరాబాద్:** అసెంబ్లీ సమావేశాల్లో పలు కీలక బిల్లులకు ప్రభ్వుత్వం అమోదం తెలి పింది. విద్వేష పూరిత ప్రసంగాల నిరోధక బిల్లు, గిగ్ కార్మికుల సంక్షేమం బిల్లుకు కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. అలానే.. హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్‌ను నోడల్ ఏజెన్సీగా నియమించేందుకు ప్రభుత్వం ఒకే చెప్పింది.తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లు, కుల గణనపై స్వతంత్ర నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికను కేబినెట్ ఆమోదిం చింది. విద్యాలయాల్లో కుల వివక్షను నియం త్రించేందుకు రోహిత్ వేముల చట్టం విధివి ధానాల రూపకల్పన కోసం ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదం తెలిపింది.

1. విద్వేషపూరిత ప్రసంగాలు.. విద్వేష పూరిత నేరాల నిరోధక బిల్లు (తెలంగాణ హేట్ స్పీచ్ అండ్ హేట్ క్రైమ్ ప్రివెన్షన్ బిల్లు 2026) ను మంత్రివర్గం ఆమోదించింది. మత సామర స్యాన్ని భంగం కలిగించే పోస్టులు, అల్లర్లు ఘర్షణలు ప్రేరేపించే ప్రసంగాలను కట్టడి చేసేందుకు ఈ బిల్లును రూపొందించారు.

2. గిగ్, ప్లాట్‌ఫామ్ కార్మికుల సంక్షేమం.. భద్రత కోసం రూపొందించిన “తెలంగాణ ప్లాట్ ఫామ్ బేస్డ్ గిగ్ వర్కర్స్ (రిజిస్ట్రేషన్ , సోషల్ సెక్యూరిటీ అండ్ వెల్ఫేర్ ) యాక్ట్ , 2026” బిల్లును ఆమోదించిన కేబినెట్. రాష్ట్రంలో దాదాపు 4.2 లక్షల మంది గిగ్ వర్కర్స్, ప్లాట్ ఫారం బేస్డ్ వర్కర్స్ ఉన్నారు. కొత్త బిల్లు ప్రకారం వర్కర్స్ రిజిస్ట్రేషన్ తో పాటు వెల్ఫేర్ బోర్డ్ ఏర్పాటు, సంక్షేమ నిధి ఏర్పాటు చేస్తారు. ఈ బిల్లు ప్రకారం.. గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన గుర్తింపు, సామాజిక భద్రత లభించడంతో పాటు వారి సంక్షేమానికి బోర్డు ఏర్పాటు చేయడంతో వారి హక్కులకు రక్షణ లభిస్తుంది. గతంలో మంత్రివర్గం ఆమోదించిన బిల్లును ఇటీవల కేంద్రం ప్రవేశపెట్టిన సోషల్ సెక్యూరిటీ కోడ్‌కు అనుగుణంగా స్వల్ప మార్పులతో కేబినెట్ ఆమోదించింది.

3. హైదరాబాద్‌లో ప్రస్తుతం 69 కిలోమీటర్ల విస్తరించిన మెట్రో వ్యవస్థను ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి స్వాధీనం చేసుకునే చర్యలు వేగవంతం చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రుణభారం సహా మొత్తం రూ.15 వేల కోట్లను ఎల్ అండ్ టీకి చెల్లించి ఫేజ్ 1 ప్రాజెక్టు స్వాధీనం చేసుకోవాల్సి ఉంటుందని ఇప్పటికే సబ్ కమిటీ నివేదికను సమర్పించింది. ప్రభుత్వం తరపున ఈ నిధుల చెల్లింపులు, లావాదేవీల బాధ్యతను హైదరాబాద్ మెట్రో రైల్ లిమిటెడ్ కు అప్పగించింది.

4. తెలంగాణ అడ్వకేట్ ప్రొటెక్షన్ బిల్లుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. న్యాయవాదుల పై జరుగుతున్న దాడుల ఘటనలను కట్టడి చేసేందుకు, న్యాయవాదులకు రక్షణ కల్పించేందుకు ఈ బిల్లు రూపొందించారు. గతంలో జరిగిన అడ్వకేట్ దంపతులు వామనరావు, హత్యల నేపథ్యంలో న్యాయవాదులకు రక్షణ, తగిన భద్రత కల్పించాలని మంత్రివర్గం నిర్ణయించింది.

5. రాష్ట్రంలో చేపట్టిన కులగణనను అధ్యయనం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన స్వతంత్ర నిపుణుల కమిటీ నివేదికను కేబినెట్ ఆమోదించింది. ఇండిపెండెంట్ ఎక్స్‌పర్ట్ వర్కింగ్ గ్రూప్ చైర్మన్ జస్టిస్ సుదర్శన్ రెడ్డి అధ్వర్యంలోని నిపుణుల కమిటీ ఈ నివేదిక తయారు చేశారు. నిపుణుల కమిటీ సమర్పించిన నివేదికలోని అంశాలను కేబినెట్ చర్చించింది. సామాజిక న్యాయం, అన్ని వర్గాల సాధికారత లక్ష్యంగా దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాజిక, ఆర్థిక, కుల సర్వేను నిర్వహించింది. 2024 నవంబర్ 6వ తేదీ నుంచి డిసెంబర్ 25వ తేదీ వరకు 50 రోజుల పాటు రాష్ట్రమంతటా సర్వే నిర్వహించింది. నిపుణుల కమిటీ ఇచ్చిన నివేదికను పరిశీలించే బాధ్యతను కేబినెట్ సబ్ కమిటీకి అప్పగించింది.

6. విద్యాలయాల్లో కుల వివక్షను నియంత్రించేందుకు ఉద్దేశించిన రోహిత్ వేముల చట్టం విధివిధానాల రూపకల్పనకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అధ్యక్షతన మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటుకు క్యాబినెట్ ఆమో దం. మంత్రివర్గం ఉప సంఘం సభ్యులుగా దామోదర రాజనరసింహ, దుద్ది ళ్ల శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ ఎంపికయ్యారు.

7. వృద్ధాప్యంలో తల్లిదండ్రులను ఆదరించని ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగుల వేతనాల నుంచి 15 శాతం లేదా రూ.10 వేలు ఏది తక్కువైతే ఆ మొత్తం వేతనాల నుంచి పరిహరించి తల్లిదండ్రులకు అందజేసే తల్లిదండ్రుల మద్దతు బిల్లును ఆమోదించిన క్యాబినెట్.

## ఇకపై ఎన్ని వాహనాలు కొన్నా

# 2 శాతం అదనపు ట్యాక్స్ ఉండదు



**ఇకపై రెండు, అంతకంటే ఎక్కువ వాహనాలు ఒకే వ్యక్తి కొనుగోలు చేసినా 2 శాతం అదనపు పన్ను ఉండదని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎన్ని వాహనాలు కొనుగోలు చేసినా అదనపు పన్ను ఉండదని స్పష్టం చేశారు.**

### వాహన్ పోర్టల్‌ను ప్రారంభించిన మంత్రి పొన్నం

**హైదరాబాద్ , మార్చి 23:**

ఇకపై రెండు, అంతకంటే ఎక్కువ వాహనాలు ఒకే వ్యక్తి కొనుగోలు చేసినా 2 శాతం అదనపు పన్ను ఉండదని రవాణ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఎన్ని వాహనాలు కొనుగోలు చేసినా అదనపు పన్ను ఉండదని స్పష్టం చేశారు. బేగంపేటలోని వరుణ్ మోటార్స్ భవనంలో వాహన్ పోర్టల్‌ను ఆయన ప్రారంభించారు. కేంద్ర ప్రభు త్వ పరివాహన్ పోర్టల్‌లో చేరడం తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న విప్ల వాత్మక నిర్ణయమన్నారు. 2016లో వాహన్ అందుబాటులోకి రాగా తెలం గాణ ఇప్పుడు చేరిందన్నారు. వాహన్‌తో అన్ని వివరాలు కేంద్ర మంత్రిత్వ శాఖ డేటా బేస్‌లోకి వెళ్తాయని, దీంతో సేవ లు మరింత పారదర్శకంగా అందుతా యని చెప్పారు. ఆర్టీసీ విలీనం, సం ఘాల గుర్తింపు అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందని తెలిపారు.

# పేకాట స్థావరంపై పోలీసుల మెరుపు దాడి

**ముగ్గురు అరెస్ట్ నలుగురు పరారీ**

**నగదు,మొబైల్ ఫోన్లు, బైకులు స్వాధీనం**

**వాస్తవం :**

**చెన్నూరు ఆర్ సి**



కోటపల్లి మండల పరిధిలోని రాంపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్నారన్న నమ్మదగిన సమాచారంతో సోమ వారం కోటపల్లి ఎస్సై రాజశేఖర్ సిబ్బందితో కలిసి రాంపూర్ శివారులో తనిఖీలు చేపట్టగా, అక్కడ ఏడుగురు వ్యక్తులు పేకాట ఆడుతున్నట్లు గుర్తించారు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. మిగిలిన నలుగురు వ్యక్తులు పోలీసులను గమనించి అక్కడి నుంచి పారిపోయారు. అరెస్టయిన నిందితుల వద్ద నుంచి నగదు రూ.4,050/-,మొబైల్ ఫోన్లు 04,ద్విచక్ర వాహనాలు 03 స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులు జనగాం మల్లేష్, మనుమల్ల అనిల్,గోగు నాగరాజు.పరారీలో ఉన్న నిందితులు గోగు రాజేందర్,గోగు సత్తన్న, కుంతి పోషం, మ నుమల్ల వినోద్‌గా గుర్తించారు. నిందితులపై కేసు నమోదు చేసి గాలింపు చర్యలు కొనసాగిస్తున్నట్లు పోలీసులు తెలిపా రు.ఈ సందర్భంగా ఎస్సై రాజశేఖర్ మాట్లాడుతూ,పోలీస్ ఉన్నతాధి,కారుల ఆదేశాల మేరకు మండలంలో అక్రమ మరియు అ సాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక నిఘా కొన సాగుతోందని తెలిపారు.చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ దాడిలో కోటపల్లి హెడ్ కానిస్టేబుల్ బుజ్జిబాబు,టీజీఎస్పీ కానిస్టేబుళ్లు రాంప్రసాద్, సతీష్, సందీప్,రాజ్‌కుమార్,నరేష్ పాల్గొన్నారు.

వాస్తవం



# మూసీ ప్రక్షాళన అత్యంత అవసరం

## రాజకీయ రంగు ఎందుకు?

ఎవరినీ నిరాశ్రయులను చేయం..
పునరావాసం కల్పిస్తాం
తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్
కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తాం
కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నాం
రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తాం
చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తాం
ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ
ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దు
ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడివ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. సోమవారం శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూములను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకురాలేదని..కేసీఆర్ హయాం లో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు.



**హైదరాబాద్, మార్చి 23 :** తెలంగాణ రూపురేఖలు మార్చేందుకే క్యూర్, ప్యూర్, రేర్ మోడల్ తీసుకొస్తున్నా మని ముఖ్యమంత్రి రేవంత్‌రెడి వ్యాఖ్యానించారు. కాలుష్యకారక పరిశ్రమలను ఓఆర్ఆర్ బయటకు తరలిస్తామని తెలిపారు. సోమవారం శాసనమండలిలో సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడారు. నగరంలో ఉన్న పరిశ్రమలను సిటీ బయటకు తరలిస్తే.. ఆ భూము లను మల్టీజోన్స్‌గా వినియోగించుకోవచ్చని వివరించారు. మెట్రో విస్తరణకు ఎల్ అండ్ టీ ఎందుకు సహకరించలేదని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం సూచన మేరకే మెట్రోను స్వాధీనం చేసుకున్నామని అన్నారు. రూ.15 వేల కోట్లతో మెట్రోను స్వాధీనం చేసుకున్నామని వెల్లడించారు. ఏ రాష్ట్రంలోనైనా ఎయిర్‌పోర్టులకు మెట్రో కనెక్టివిటీ ఉంటుందని.. కానీ తెలంగాణలో అలాంటి పరిస్థితి లేదని తెలిపారు. పంజాగుట్ట, హైటెక్‌సిటీ, జూబ్లీ హిల్స్‌లో ఎలివేటెడ్ కారిడార్లు ఉన్నాయని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. రూ.24 వేల కోట్లతో 74 కిలోమీటర్ల మేరకు మెట్రోను విస్తరిస్తామని తెలిపారు. దేశంలోనే ఎక్కడా లేని విధంగా బేగంపేట ఎయిర్‌పోర్టు మధ్య నుంచి అండర్‌పాస్ నిర్మిస్తున్నామని పేర్కొన్నారు. సిగ్నల్స్ దగ్గర వాహనాలు ఆగకుండా వెళ్లాలనేదే తమ ఆలోచన అని చెప్పుకొచ్చారు. ఫుట్‌పాత్‌ల ఆక్రమణలే కొన్ని ప్రమాదాలకు కారణమని అన్నారు. చిరు వ్యాపారులకు ఇబ్బంది ఉన్నా ఆక్రమణలు తొలగిస్తామని స్పష్టం చేశారు. ఢిల్లీ మాదిరిగా కాలుష్య నగరం కాకూడదనే హిల్ట్ పాలసీ తీసుకువచ్చామని వివరించారు. ప్రతిపక్షాల నేతలు హిల్ట్‌పాలసీపై ఆరోపణలు, అసత్య ప్రచారాలు చేయొద్దని హితవు పలికారు. అభివృద్ధికి అడ్డంకులు సృష్టించొద్దని కోరారు. నగరం నుంచి బయటకు వెళ్లేందుకే ఎలివేటెడ్ కారిడార్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.మూసీ ప్రాజెక్టుతోపాటు ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం జరుగుతోందని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టం చేశారు. ఎలివేటెడ్ కారిడార్లకు ఎక్కువ భూమి కూడా అవసరం లేదని క్లారిటీ ఇచ్చారు. గతంలో మాదిరిగా నచ్చితే నజరానా.. లేకపోతే జరిమానా విధించే విధానం ఉండదని చెప్పుకొచ్చారు. గుడ్ గవర్నెన్స్ కాదని.. మాది స్మార్ట్ గవర్నెన్స్ అని వ్యాఖ్యానించారు. అనేక సంస్కరణలు తీసుకొస్తున్నామని.. ప్రతిపక్షాలు, ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతిపక్షాల నేతలు అభివృద్ధిని అడ్డుకోవాలని చూడొద్దని.. ఏవైనా సూచనలు ఉంటే ఇవ్వండి.. స్వీకరిస్తామని పేర్కొన్నారు. మూసీ ప్రక్షాళన అత్యంత అవసరమని తెలిపారు. మూసీ కాలుష్యంతో నల్గొండ జిల్లా ప్రజలు నరకం చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండించిన పంటలు కూడా తినే పరిస్థితి లేదని అన్నారు. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌ను తమ ప్రభుత్వం తీసుకు రాలేదని..కేసీఆర్ హయాంలో తీసుకొచ్చిన విధానాన్నే తాము కొనసాగిస్తున్నామని స్పష్టం చేశారు. గుజరాత్‌లో సబర్మతి ప్రక్షాళనకు కాంగ్రెస్ సహకరించిందని ప్రస్తావించారు. హైదరాబాద్‌లో మూసీ ప్రక్షాళనకు రాజకీయ రంగు ఎందుకు? అని ప్రశ్నించారు. ఎవరినీ నిరాశ్రయులను చేయం.. పునరావాసం కల్పిస్తామని భరోసా కల్పించారు. ప్రతిపక్షాల నేతలు అడ్డుకోవడం తప్పించి.. ఏ సలహా ఇచ్చినా తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ నష్టం కలిగించం.. బాధితులందరినీ ఆదుకుంటామని మాటిచ్చారు. హైదరాబాద్‌లో వర్షం పడిందంటే కదల్లేని పరిస్థితి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ట్రాఫిక్ జామ్‌తో వాహనదారులకు ఇబ్బందులు తప్పట్లేదని తెలిపారు. హైదరాబాద్‌ను విస్తరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు

# హరీశ్ వర్సెస్ ఉత్తమ్

## బియ్యం ఎగుమతులపై అసెంబ్లీలో మాటల యుద్ధం

- ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం
- బియ్యం ఎగుమతిని కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఇవ్వకుండా ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ ప్రైవేట్ సంస్థకు ఎలా కట్టబెట్టారు?
- దీనికి టెండర్లు పిలిచారా? నామినేషన్ పద్ధతిలో ఇచ్చారా?
- ఏడాది కాలంగా కాకినాడ పోర్టులో బియ్యం నిల్వ ఉంచితే అవి పాడైపోవా?
- బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు నిలదీత





- హరీశ్‌రావు మాటలన్నీ అబద్ధాలే
- తెలంగాణ చరిత్రలో మొదటిసారిగా ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి
- ఇందులో ఎలాంటి మధ్యవర్తులు లేరు
- సివిల్ సప్లైస్ విభాగంలో ఎలాంటి స్కామ్ జరగలేదు
- హరీశ్‌రావు కేవలం సభను పక్కదారి పట్టించడానికి సత్యదూరమైన వ్యాఖ్యలు
- పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కౌంటర్

**హైదరాబాద్, మార్చి 23 :** తెలంగాణ అసెంబ్లీలో బియ్యం ఎగుమతులపై సోమ వారం చర్చ జరిగింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్‌రావు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మధ్య మాటల యుద్ధం జరిగింది. ఫిలిప్పీన్స్‌కు బియ్యం పంపడంలో కుంభకోణం జరిగిందని హరీశ్ రావు ఆరోపించారు. అవన్నీ నిరాధారమైన వ్యాఖ్యలని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కొట్టిపారేశారు. బియ్యం ఎగుమతుల్లో పెద్ద స్కామ్ జరిగిందని మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీశారు. బియ్యం ఎగుమతిని కేంద్ర ప్రభుత్వ సంస్థలకు ఇవ్వకుండా ఫిలిప్పీన్స్‌కు చెందిన ఓ ప్రైవేట్ సంస్థకు ఎలా కట్టబెట్టారు? దీనికి టెండర్లు పిలిచారా? లేదా నామినేషన్ పద్ధతిలో ఇచ్చారా? అని ప్రశ్నించారు. ఏడాది కాలంగా కాకినాడ పోర్టులో బియ్యం నిల్వ ఉంచితే అవి పాడైపోవా? వాటి నాణ్యత ఏమైందని నిలదీశారు.ప్రేమ్‌చంద్ అనే వ్యక్తిని సలహాదారుగా నియమించడాన్నిహరీశ్‌రావు తప్పుబట్టారు. ఒక 'ఘరానా మోసగాడిని' సలహాదారుగా ఎలా పెట్టుకున్నారని ఘాటుగా వ్యాఖ్యానించారు. ప్రభుత్వానికి నిజాయితీ ఉంటే ఈ మొత్తం వ్యవహారంపై హౌస్ కమిటీ వేసి విచారణ జరిపించాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు.హరీశ్‌రావు మాటలన్నీ అబద్ధాలేనని పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. హరీశ్‌రావు ఏదైనా రికమండేషన్ చేస్తే అధికారులు వినకపోతే, వెంటనే దానిని స్కామ్ అనడం ఆయనకు అలవాటని ఎద్దేవా చేశారు.తెలంగాణ చరిత్రలో మొదటిసారిగా ఫిలిప్పీన్స్‌కు బియ్యం ఎగుమతి చేశామని, ఇందులో ఎలాంటి మధ్యవర్తులు లేరని మంత్రి స్పష్టం చేశారు. సివిల్ సప్లైస్ విభాగంలో ఎలాంటి స్కామ్ జరగలేదని, హరీశ్‌రావు కేవలం సభను పక్కదారి పట్టించడానికి సత్యదూరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# వ్యవసాయానికి ప్రభుత్వం పెద్దపీట



**మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు**

**ప్రభుత్వం మద్దతు ధర ఇస్తుంది**

**రైతులు దళారులకు అమ్మి నష్టపోవద్దు**

**వాస్తవం, జనగాం, మార్చి 23:** రైతులను అప్పుల భారీ నుండి బయటకు తీసుకువచ్చేందుకు సీఎం రేవంత్ రెడ్డి వ్యవసాయ రంగానికి పెద్ద పీట వేస్తున్నారని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తెలిపారు. స్టేషన్ ఘనపూర్ పట్టణ కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ లో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో ఓడిసిఎంఎస్, మార్కెట్ కమిటీ ద్వారా ఏర్పాటు చేసిన మొక్కజొన్నల కొనుగోలు కేంద్రంను ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.అనంతరం మాట్లాడుతూ.. మొట్ట మొదటి మక్కల కొనుగోలు కేంద్రం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మక్కలకు నిర్ణయించిన మద్దతు ధర 2400 ఉండగా మధ్య దళారులు మక్కలను 1600 నుండి 1700 కే కొనుగోలు చేయడం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. మద్దతు లభించక పెట్టుబడి వ్యయం పెరిగిరైతులు అప్పులపాలు అవుతున్నారని అన్నారు. మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మక్కల కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రిని కోరిన వెంటనే మక్కల కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అనుమతి ఇచ్చిన సీఎంకి కృతజ్ఞతలు తెలిపారు.

**మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..**

ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలలో మద్దతు ధరతో మక్కలను కొనుగోలు చేస్తారని, కొనుగోలు చేసిన వారం రోజులలోనే డబ్బులు రైతుల ఖాతాలలో జమ అవుతాయాని వెల్లడించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రైతులు పంటను కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చే ముందు వ్యవసాయ శాఖ అధికారులతో నమోదు చేయించుకోవాలని తెలిపారు. త్వరలోనే అన్ని గ్రామాలలో వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సైతం ప్రారంభించనున్నట్లు పేర్కొన్నారు. రైతులు వరి మాత్రమే కాకుండా ఇతర పంటలు కూడా వేయాలని అన్నారు. ప్రస్తుతం దేశంలో 3సంవత్సరాలకు సరిపడా ధాన్యం నిలువలు ఉన్నాయని అన్నారు. కాబట్టి వరి ధాన్యం కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయడానికి సుముఖంగా లేదని అన్నారు. కాబట్టి రైతులు వరి కాకుండా ఇతర పంటలు వేస్తేనే లాభాదాయకంగా ఉంటుందని సూచించారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా త్రాగు నీరు, మక్కలు ఆరబెట్టుకునే ఏర్పాట్లు చేయాలని సూచించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ వైస్ చైర్మన్ నూకల ఐలయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ నీల రాజమ్మ, మార్కెట్ డైరెక్టర్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, మార్క్ ఫెడ్, మార్కెట్, వ్యవసాయ శాఖ అధికారులు, వివిధ గ్రామాల సర్పంచులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏది నిజం? ఎవరు సీఎం?



## మళ్ళీ గెలిచేది మేమే నేనే మళ్ళీ సీఎం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ఎవరు అడ్డొచ్చినా తొక్కుకుంటూపోతా అంటూ సీఎం రేవంత్ రెడ్డి అటు ప్రతిపక్ష బీఆర్ఎస్‌కి సవాళ్లు విసురుతున్న విషయం తెల్సిందే.ఈ సవాళ్లు పైకి ప్రతిపక్ష పార్టీకి ఇచ్చినట్లుగా ఉన్నా అసలు ఉద్దేశ్యం వేరే అని అంటున్నారు.స్వంత పార్టీ సీనియర్ నేతలు, మంత్రులకే రేవంత్ వార్నింగ్ ఇస్తున్నారనే గుసగుసలు విన్పిస్తున్నాయి.ఇప్పుడే కాదు..భవిష్యత్‌లో కూడా తన సీఎం కుర్చీకి పోటీ రావద్దనే సంకేతాలు,వార్నింగ్‌లు ముఖ్యమంత్రి రేవంత్ ఇస్తున్నారనే ప్రచారం ఉంది.

## భవిష్యత్‌లో బీసీ సీఎం టీపీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గనుక మళ్ళీ గెలుపొందే పక్షంలో సీఎం అభ్యర్థిగా ఏ వర్గాల నుంచి ఉంటారనే చర్చ ఇప్పుడు జోరుగా నడుస్తోంది.ఓ వైపు రాష్ట్రంలో బీసీ నినాదం ఊపందుకున్న విషయం తెల్సిందే.బీసీలకు రాజ్యాధికారం కావాలంటూ అన్ని రాజకీయ పార్టీలు గొంతెత్తున్న సందర్భంలో అధికార కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఎన్నికల్లో గెలుపొందేది కాంగ్రెస్ పార్టీనేనని, బీసీ ముఖ్యమంత్రి అవుతాడని ఆ పార్టీ నేతలు అంటున్నారు.తాజాగా భవిష్యత్తులో కాంగ్రెస్ నుంచి తెలంగాణకు బీసీ నేత సీఎం అవుతాడని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, బీజేపీల నుంచి ఒక బీసీ నేత సీఎం అవుతాడని ఆ పార్టీల అధ్యక్షులు కేసీఆర్, ఎన్.రాంచందర్‌రావులకు చెప్పే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు.ఇదిలా ఉంటే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల తరచూగా మళ్లీ గెలిచేది మేమే..నేనే సీఎం అంటూ బహరంగ సభల వేదికగా ప్రకటిస్తూ వస్తున్నారు.ఏకంగా మంత్రివర్గాన్నే రేవంత్ ప్రకటిస్తున్నారు.

(కే.ఆర్)

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గనుక మళ్ళీ గెలుపొందే పక్షంలో సీఎం అభ్యర్థిగా ఏ వర్గాల నుంచి ఉంటారనే చర్చ ఇప్పుడు జోరుగా నడుస్తోంది.ఓ వైపు రాష్ట్రంలో బీసీ నినాదం ఊపందుకున్న విషయం తెల్సిందే.బీసీలకు రాజ్యాధికారం కావాలంటూ అన్ని రాజకీయ పార్టీలు గొంతెత్తున్న సందర్భంలో అధికార కాంగ్రెస్ పార్టీ కూడా వచ్చే ఎన్నికల్లో గెలుపొందేది కాంగ్రెస్ పార్టీనేనని, బీసీ ముఖ్య మంత్రి అవుతాడని ఆ పార్టీ నేతలు అంటున్నారు.తాజాగా భవిష్యత్తులో కాంగ్రెస్ నుంచి తెలంగాణకు బీసీ నేత సీఎం అవుతాడని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యా నించారు. బీఆర్ఎస్, బీజేపీల నుంచి ఒక బీసీ నేత సీఎం అవుతా డని ఆ పార్టీల అధ్యక్షులు కేసీఆర్, ఎన్.రాంచందర్‌రావులకు చెప్పే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు బీసీ వ్యతిరేక పార్టీలని విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ బీసీ సెల్ చైర్మన్‌గా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కన్వీ నర్‌గా కేతూరి వెంకటేశ్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి మహేశ్ గౌడ్‌తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య, పార్టీ సీనియర్ నేత వి.హన్మంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వంద సీట్లతో కాంగ్రెస్ మరోమారు అధికారంలోకి రావడం ఖాయ మన్నారు.ఇదిలా ఉంటే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల తరచూగా మళ్లీ గెలిచేది మేమే..నేనే సీఎం అంటూ బహరంగ సభల వేదికగా ప్రకటిస్తూ వస్తున్నారు. ఏకంగా మంత్రివర్గాన్నే రేవంత్ ప్రకటిస్తున్నారు.తాజాగా సిద్దిపేట జిల్లా నర్మెటలో నిర్వహించిన బహిరంగ సభలో సిద్దిపేట నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యే గెలుపొందితే మంత్రిని చేస్తానని ప్రకటించారు. రేవంత్ రెడ్డి ప్రకటనలు చూస్తే ప్రాంతీయ పార్టీ అధ్యక్షులు చేసే మాదిరిగా ఉంటున్నాయనే వాదం విన్పిస్తోంది.కాంగ్రెస్ పార్టీ జాతీయ పార్టీ.చిన్న నిర్ణయం జరగాలన్నా హస్తినలో జరగాల్సిందే.ఇప్పటికీ కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో ఏర్పడి మూడో సంవత్సరం నడుస్తు న్నా పూర్తిస్థాయి మంత్రివర్గం ఏర్పాటు కాలేదు.నామినేటెడ్ పదవులను భర్తీనే చేయలేదు. దీనికోసం సీఎం రేవంత్ ఢిల్లీకి పోయి వస్తూనే ఉన్నారు.అయినా అధిష్ఠానం జాప్యం చేస్తూనే ఉంది.ఇలాంటి పరిస్థితి ఉన్న కాంగ్రెస్‌లో నేనే సీఎం..బీసీనే సీఎం అని ముఖ్యమంత్రి,టీపీసీసీ చీఫ్ చేసే ప్రసంగాలకు విలువ ఉంటుందా? అనే ప్రశ్న ఉత్పన్నమ వుతోంది.ఎవరు అడ్డొచ్చినా తొక్కుకుంటూపోతా అంటూ సీఎం రేవంత్ రెడ్డి అటు ప్రతిపక్ష బీఆర్ఎస్‌కి సవాళ్లు విసురుతున్న విషయం తెల్సిందే. ఈ సవాళ్లు పైకి ప్రతిపక్ష పార్టీకి ఇచ్చినట్లుగా ఉన్నా అసలు ఉద్దేశ్యం వేరే అని అంటున్నారు.స్వంత పార్టీ సీనియర్ నేతలు, మంత్రులకే రేవంత్ వార్నింగ్ ఇస్తున్నారనే గుసగుసలు విన్పిస్తున్నాయి.ఇప్పుడే కాదు.. భవిష్యత్‌లో కూడా తన సీఎం కుర్చీకి పోటీ రావద్దనే సంకేతాలు, వార్నింగ్‌లు ముఖ్యమంత్రి రేవంత్ ఇస్తున్నారనే ప్రచారం ఉంది. ఎప్పుడో జరగబోయే ఎన్నికల గురించి ఇప్పటి నుంచే సీఎం కుర్చీ,గెలుపోటముల గురించి చర్చ అనవసరం.అయితే తన సీటుకు ఇప్పుడే కాదు..భవిష్యత్‌లోనూ పోటీ ఉండరాదనే ఉద్దేశ్యంతో సీఎం రేవంత్ పదేపదే గెలిచేది మేమే..ఇదే క్యాబినెట్..ఆయనను మంత్రిని చేస్తా..మీకిది చేస్తా అంటూ ప్రసంగాలు చేయడం చూస్తే ఆయన సీటుకు ఏదో పోటీ ఉన్నట్లుగా ఆయన భావిస్తూ ఈ విధమైన ప్రకటనలు చేస్తున్నారనే వాదం విన్పిస్తోంది.అటు సీఎం ప్రకటలు,ఇటు టీపీసీసీ చీఫ్ ప్రకట నల్లో నిజం ఎంత? అనేది తేలాల్సి ఉంది.ఎవరు సీఎం? ఎవరు గెలి చేది? అనే ప్రకటనలను చూస్తుంటే కాంగ్రెస్‌లో సీఎం సీటు మీద చర్చ అంతర్గతంగా జోరందుకున్నదనేది అర్థమవుతోంది.

## భవిష్యత్తులో కాంగ్రెస్ నుంచి బీసీ సీఎం

### ఆ రెండూ బీసీ వ్యతిరేక పార్టీలే..

### టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్

**హైదరాబాద్, మార్చి 23:** భవిష్యత్తులో కాంగ్రెస్ నుంచి తెలంగాణకు బీసీ నేత సీఎం అవుతాడని టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్, బీజేపీల నుంచి ఒక బీసీ నేత సీఎం అవుతాడని ఆ పార్టీల అధ్యక్షులు కేసీఆర్, ఎన్.రాంచందర్‌రావులకు చెప్పే దమ్ముందా అంటూ సవాల్ విసిరారు. బీజేపీ, బీఆర్ఎస్‌లు బీసీ వ్యతిరేక పార్టీలని విమర్శించారు. సోమవారం గాంధీభవన్‌లో టీపీసీసీ బీసీ సెల్ చైర్మన్‌గా షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, కన్వీనర్‌గా కేతూరి వెంకటేశ్ బాధ్యతలు స్వీకరించారు. కార్యక్రమానికి మహేశ్ గౌడ్‌తో పాటు మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల అయిలయ్య, పార్టీ సీనియర్ నేత వి.హన్మంతరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా మహేశ్ గౌడ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో వంద సీట్లతో కాంగ్రెస్ మరోమారు అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అప్పటికి డీలిమిటేషన్ జరిగితే 140 సీట్లతో అధికారంలోకి వస్తామని చెప్పారు. కార్పొరేషన్ల చైర్మన్ పదవుల్లో 65 శాతం బీసీలకు ఇచ్చామని, 67 శాతం పంచాయతీల్లో బీసీ సర్పంచ్‌లను గెలిపించుకున్నామన్నారు. దేవుళ్ల పేర్లు చెప్పడం తప్ప కేంద్ర మంత్రిగా బీసీలకు బండి సంజయ్ చేసిందేముందని ప్రశ్నించారు. వీర్లపల్లి శంకర్ నేతృత్వంలో కాంగ్రెస్ మరింత బలోపేతమవుతుందని.. బీసీలు ఏకమై కాంగ్రెస్‌ను అధికారంలోకి తేవడంలో కీలక పాత్ర పోషించాలన్నారు. కులగణన సర్వే ఆధారంగా బీసీలకు విద్య, ఉద్యోగాలు, స్థానిక ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి కేంద్రానికి పంపితే పెండింగ్‌లో ఎందుకు పెట్టారో బీజేపీ నేతలే సమాధానం చెప్పాలని నిలదీశారు. ఎన్నో రాష్ట్రాలకు బీసీలను సీఎంలు, గవర్నర్‌లుగా చేసిన పార్టీ కాంగ్రెస్సేనని వ్యాఖ్యానించారు.


# జర్నలిస్ట్ సంక్షేమ సంఘం

JSS JOURNALISTS SANKSHEMA SANGAM

Red 914/2015

జర్నలిస్టు సంక్షేమమే పరమావధిగా
జర్నలిస్టు హక్కుల కోసం....
వాళ్ల ప్రగతి కోసం... పత్రికా స్వేచ్ఛ కోసం...

సభ్యత్వ నమోదు కోసం సంప్రదించండి సెల్ నెం॥ 9618616110



రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు రాజకీయ, ఆర్థిక,సామాజిక,సాహిత్య వ్యాసాలతోపాటు ఇతర వార్తల కవరేజీ సమాచారాన్ని పంపడానికి

ఆహ్వానం

8074124190
9618616110



మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు

Manasani Krishna Reddy

# 6 గ్యారెంటీల అమలు కోరుతూ అసెంబ్లీ ముట్టడి

## బీజేపీ నాయకులు బండారు మహేష్, లక్ష్మణ్ అక్రమ అరెస్టులు, నిర్బంధాలపై ఆగ్రహం

వాస్తవం : గజ్వేల్ ఆర్ సి



కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల అమలు డిమాండ్‌తో బీజేపీ నాయకులు అసెంబ్లీని ముట్టడించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ నియోజకవర్గం నుంచి బండారు మహేష్, ములుగు మండల పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ గౌడ్ ఇతర నాయకులతో కలిసి పాల్గొన్నారు. బీజేపీ తెలంగాణ ఆధ్వర్యంలో 6 గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలి అనే డిమాండ్‌తో రాష్ట్రవ్యాప్తంగా ఈ నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా బండారు మహేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం చేపట్టిన ఈ ఉద్యమాన్ని అణచివేయడానికి అక్రమ అరెస్టులు, నిర్బంధాలు చేస్తున్నారని ఆరోపించారు. అయినప్పటికీ ప్రజల సమస్యలపై బీజేపీ పోరాటం ఎప్పటికీ ఆగదని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి ఇప్పుడు వాటిని విస్మరిస్తోందని మండిపడ్డారు. 6 గ్యారెంటీలను పూర్తి స్థాయిలో అమలు చేసే వరకు ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం ప్రభుత్వ బాధ్యత అని, ఆ బాధ్యత నుంచి తప్పించుకోలేదని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో ఈ ఉద్యమం మరింత బలంగా కొనసాగుతుందని, ప్రజల న్యాయం కోసం పార్టీ ఎప్పటికీ వెనుకడుగు వేయదని తెలిపారు.

# విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలి



## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

వాస్తవం : మంచిర్యాల

10వ తరగతి వార్షిక పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులకు పరీక్షా కేంద్రాలలో అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని కాలేజ్ రోడ్డులో గల శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్ష తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 10వ తరగతి వార్షిక పరీక్షల కోసం 48 పరీక్షా కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విద్యార్థుల సౌకర్యార్థం త్రాగునీరు, నిరంతర విద్యుత్ సరఫరా, వెలుతురు, ఫ్యాన్లు, మూత్రశాలలు, అత్యవసర మందులు మరియు వైద్య సిబ్బంది ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసి జిరాక్స్ సెంటర్లను మూసివేసినట్లు పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.






# యువతకు స్ఫూర్తి దేశభక్త వీరుడు భగత్ సింగ్

## ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా భగత్ సింగ్ 95వ వర్ధంతి

వాస్తవం : హుస్నాబాద్



దేశ భక్తి నర నరాన జీర్ణించుకుని, దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుడు షహీద్ భగత్ సింగ్ అని అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ అన్నారు. భగత్ సింగ్ 95వ వర్ధంతి సందర్భంగా హుస్నాబాద్ లో ని అనబేరీ-సింగిరెడ్డి అమరుల భవనంలో ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజ్ కుమార్ తో కలిసి భగత్ సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ మాట్లాడుతూ... భారత స్వాతంత్ర్య పోరాటంలో భగత్ సింగ్ నిర్వహించిన పాత్ర యావత్తు దేశం విస్మరించరానిదని, 12ఏళ్ళ అతి చిన్న వయసులోనే స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని 23 ఏళ్ళ యువప్రాయంలోనే దేశం కోసం ప్రాణాలర్పించి ఎందరో యువతకు స్ఫూర్తిగా నిలిచిన యువ కిశోరం అని కొనియాడారు. అలాగే దేశ భక్తిని రగిలించిన సమరయోధుడు, విప్లవ మూర్తి భగత్ సింగ్ 1907 సెప్టెంబర్ 28న జన్మించి 23 ఏళ్ళ చిరు ప్రాయంలోనే 1931 మార్చ్ 23న తన సహచరులు రాజ్ గురు, సుఖ్ దేవ్ లతో కలిపి ఉరితీయబడ్డారని, భారత స్వాతంత్ర్య ఉద్యమంలో పోరాడిన అత్యంత ప్రభావ శీల విప్లవకారులలో భగత్ సింగ్ అగ్రగణ్యుడని, ఈ కారణంగానే షాహీద్ గా దేశ ప్రజలు కొనియాడారని గుర్తు చేశారు. రాజ్ కుమార్ మాట్లాడుతూ...మతోన్మాద రాజకీయాలను సమూలంగా ఓడించడమే భగత్ సింగ్ కు నేటితరం అందించగలిగే నిజమైన నివాళి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ నాయకులు బిచ్చల శ్రీనివాస్, రమేష్, వీరెందర్, స్వామి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కి అభినందనలు తెలిపిన

# ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్



వాస్తవం: జూబ్లీహిల్స్

టీపీసీసీ ఓబీసీ శాఖకు ఓబీసీ ఛైర్మన్‌గా నియమితులైన షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కి హృదయపూర్వక అభినందనలు తెలిపారు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి.నవీన్ యాదవ్. ఈ సందర్భంగా నవీన్ యాదవ్ మాట్లాడుతూ సమాజ సేవలో ఆయన నిరంతర విజయాలు సాధించి, మరిన్ని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, అందరినీ కలుపుకొని పోయే, మల్లికార్జున యాదవ్ ( యూసఫ్ గూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు) తొ పాటు మనసున్న మనిషి, సోషల్ వర్కర్ జి.దినేష్ కుమార్ ( శ్రీకృష్ణ నగర్ నివాసి ) పాల్గొని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్‌కి అభినందనలు తెలిపారు.


రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు




రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి

ఆహ్వానం

8074124190
9618616110




మానసాని కృష్ణా రెడ్డి
వాస్తవం,జనోదయ
తెలుగు దినపత్రికల
ప్రధాన సంపాదకులు
Manasani Krishna Reddy